# పెద్దపల్లి మహాసభకు భారీగా తరలిరావాలి

**వర్గల్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):**

పెద్దపల్లి మహాసభకు భారీగా తరలిరావాలని జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతరమేష్‌గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు నాగరాజు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు జాలిగామ వెంకటేష్‌గౌడ్, మాజీ పిఏసిఎస్ చైర్మన్ వేలూరి వెంకట్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎల్కంటి సంతోషవెంకటేష్‌లు పేర్కొన్నారు. ఆదివారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులపై ప్రతిపక్ష నేతలు అడ్డదిడ్డంగా మాట్లాడుతున్నారని, అభివృద్ధిని ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలన్నారు. గత ప్రభుత్వాలు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మిగిల్చారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని, ఈ విషయాన్ని ప్రజలను అడిగే చెబుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టిఆర్‌ఎస్ నాయకులు జెల్ల మల్లేశం, బిసిసెల్ అధ్యక్షుడు పడిగె రాజు, తుమ్మ గణేష్, మురళిగౌడ్, ఆత్మ కమిటీ డైరెక్టర్ పద్మరెడ్డి, స్వామి, తున్కిఖాల్సా గ్రామ సర్పంచ్ కటికె జాని, శ్రీనివాస్, యువ నాయకులు పాల్గొన్నారు.

మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట



వార్త

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఆసరా పింఛన్లు

## ఎమ్మెల్యే యాదగిరిరెడ్డి

**కొముురవెల్లి, అగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో అర్హులైన 57 యేండ్లు దాటిన ప్రతి ఒక్కరికి సిఎం కెసిఆర్ వృద్ధాప్య, బీడీ కార్మికులకు, వితంతువులకు పింఛన్లు మంజూరు చేస్తున్నారని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం 606 మందికి ఎంపిపి కీర్తన కిషన్‌తో కలిసి నూతనంగా పింఛన్లు మంజూరు అయిన వారికి లబ్ధిదారులకు అందజేసి మాట్లాడారు. ఇంకా ఎవరైన అర్హులు మిగిలి ఉంటే వారికి కూడా పింఛన్లు అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సిఎం కెసిఆర్ పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం సిఎం కెసిఆర్ చిత్ర పటానికి పూల మాలలతో ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో మండల టిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షులు గీస బిక్షపతి, రసూలాబాద్ సర్పంచ్ సా వ్యమి, కిష్టంపేట సర్పంచ్ కరుణాకర్, ఎంపిటిసిలు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిడిఓ అనురాధా తదితరులు పాల్గొన్నారు.



పరీక్షా కేంద్రాన్ని పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రమణకుమార్

## ప్రశాంతంగా ముగిసిన కానిస్టేబుల్ పరీక్షలు

### -43 కేంద్రాల్లో 17083 మంది హాజరు

### -జిల్లా ఎస్పీ రమణకుమార్

**సంగారెడ్డి టౌన్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** జిల్లా వ్యాప్తంగా 43 పరీక్షా కేంద్రాల్లో నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ ప్రాథమిక రాత పరీక్షలు ఆదివారం ప్రశాంతంగా ముగిసినట్టు జిల్లా ఎస్పీ యం రమణ కుమార్ పేర్కొన్నారు. ఎస్పీ కథనం ప్రకారం... జిల్లాలో సంగారెడ్డి జిల్లా అభ్యర్థులతో పాటు రంగారెడ్డి జిల్లాకు చెందిన అభ్యర్థులకు పటాన్‌చెరువు డివిజన్ పరిధిలో 17 పరీక్షా కేంద్రాలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. జిల్లాకు సంబంధించి పరీక్షలకు 18451 మంది అభ్యర్థులు హాజరుకావాల్సి ఉండగా 1368 మంది గైర్హాజరు కావడంతో 17083మంది అభ్యర్థులు పరీక్షలు రాసినట్లు వివరించారు. పరీక్షా కేంద్రాల వద్ద అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేశారని గుర్తు చేశారు. పలు పరీక్షా కేంద్రాల్లో బయోమెట్రిక్ సమస్యలు తలెత్తితే పోలీసు సిబ్బంది వెనువెంటనే ఫింగర్ ప్రింట్ విధానంతో పరిష్కరించినట్లు తెలిపారు. జిల్లాలోని పలు పరీక్షా కేంద్రాలను స్వయంగా పరిశీలించినట్లు ఎస్పీ వివరించారు. ఎస్పీ వెంట నోడల్ అధికారి, జహీరాబాద్ డిఎస్‌పి వి రఘు ఉన్నారు.

## కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష ప్రశాంతం

### 13,890 మందికిగానూ 13,075 మంది పరీక్షకు హాజరు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**



పరీక్ష జరుగుతున్న తీరును అడిగి తెలుసుకుంటున్న సీపీ శ్వేత

పోలీసు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసింది. జిల్లాలోని 30 పరీక్ష కేంద్రాలలో 13,890 మంది అభ్యర్థులు పరీక్ష రాయాల్సి ఉండగా 13,075 మంది పరీక్షకు హాజరయ్యారు. 815 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కాలేదు. పరీక్ష జరుగుతున్న తీరును సీపీ ఎన్.శ్వేత ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేశారు. పరీక్ష కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట మైన బందోబస్తు ఏర్పాటు చేశారు. పరీక్ష ప్రశాంతంగా నిర్వహించిన జిల్లా రీజనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ బి.వి.రాజు, పోలీసు అధికారి అడిషనల్ డీసీపీ అడ్మిన్ సందెపోగు మహేందర్, చీఫ్ సూపరింటెం డెంట్లు, పరిశీలకులు, ఇన్విజిలేటర్లు, బయోమెట్రిక్ అధికారులను సీపీ అభినందించారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలి

### మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



మాట్లాడుతున్న దామోదర రాజా నరసింహా

ఆదివారం మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదరా రాజానరసింహ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీ చాలా బలంగా ఉందని, కష్టపడి పనిచేస్తే జిల్లాలోని రెండు అసెంబ్లీ స్థానాలల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేయడం ఖయమని అన్నారు. జిల్లాలో ఉన్నా ప్రజా సమస్యలపై పార్టీ ఆధ్వర్యం లో పోరాటాలకు సిద్ధమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సామాన్య మధ్యతరగతి ప్రజలు బతకడానికి విలులేకుండా నిత్యవసర ధరలను ఇష్టానుసారంగా పెంచుతున్నారని, ఆయన దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు, నగేష్ ముదిరాజ్, దుబ్బాక నియోజకవర్గ ఇంఛార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, పీసీసీ నాయకులు సుప్రభాతరావ్, ఆవుల రాజీరెడ్డి, ఆంజనేయులు, బాలకృష్ణ, ప్రభాకర్ రెడ్డి, శ్రీకాంతప్ప, పల్లె రాంచందర్ గౌడ్, వెంకట్‌రెడ్డి, శ్యాంసుందర్, ప్రేమ్ కుమార్, విజయ్ కుమార్, జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, బ్లాక్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## మునుగోడుకు తరలివెళ్లిన కాంగ్రెస్ నాయకులు

**వర్గల్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):** మునుగోడులో ఆదివారం జరిగిన తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ విస్తృతస్థాయి సమావేశానికి మండల నాయకులు భారీగా తరలివెళ్ళారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాబోయే ఎన్నికల్లో గెలుపొందడం ఖాయమన్నారు. ఎన్నికలు ప్రారంభమవుతున్న తరుణంలో టిఆర్‌ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో వర్గల్ మండల యువజన కాంగ్రెస్ నాయకులు రాజుగౌడ్, తిమ్మాపురం వెంకటేష్, పిట్ల వెంకటేష్, కార్యకర్తలు పాల్గొన్నారు.



మునుగోడు సభలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు

# నడ్డా జూటా మాటలు ప్రజలు నమ్మరు

## రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు

**సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా జూటా మాటలు రాష్ట్ర ప్రజలు నమ్మరని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆదివారం సిద్ది పేటలోని డిగ్రీ కళాశాల మైదానంలో మంత్రి హరీష్‌రావు ఆసరా ఫించన్ల పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వృద్దులకు ముఖ్ యమంత్రి కేసీఆర్ ఆసరా పింఛన్ రూ2వే16 ఇచ్చి వారి ఆత్మగౌరవాన్ని పెంచి వారికి పెద్ద కొడుకు పాత్ర పోశిస్తున్నాడని స్పష్టం చేశారు. ఉమ్మడి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు పించన్ 50రూ ఇస్తే కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత దాన్ని 200లకు పెంచారని, అనంతరం ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ వృద్దుల కష్టాలు తెలిసి వారు ఎవరి మీద ఆధారపడకుండా ఉంటూ ఆత్మ గౌరవంతో బతకాలని 200ల పింఛన్‌ను 2వేల 16 ఇస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని, పేదల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే రాష్ట్రంలో తెరాస ప్రభుత్వం పనిచేయడంలేదని బిజెపి జాతీయ అధ్యక్షుడు నడ్డా అనడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు అన్ని కేంద్రం నిధులతోనే అమలు చేస్తున్నారంటున్న నాయకులు బిజెపి, కాంగ్రెస్ పాలిత ప్రాంతాలలో ఇలాంటి పథకాలు ఎందుకు అమలు చేయడం లేరని ప్రశ్నించారు.

ఎయిమ్స్ కోసం రాష్ట్ర ప్రభు త్వం కోట్లాది రూపాయలతో పాటు స్థలం కేటా యిస్తే కేంద్రం ఇప్పటివరకు ఒక్క తట్టెడు మట్టి కూడా తీయలేదని విమర్శించారు. బిజెపి అధ్యక్షుడు నడ్డా మాటలు నమ్మడానికి తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎడ్డివారు కాదన్నారు. పోరాటాల గడ్డపై నడ్డా మాట్లాడిన అబద్దాలను ప్రజలు నమ్మరని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో ఉన్న ప్రతీ సంక్షేమ పథకంలో కేంద్రం వాటా ఉందంటున్న బిజెపి నాయకులు గుజరాత్, మహారాష్ట్రతో పాటు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో కనీసం ఫించన్లు ఇందుకు ఇవ్వడం లేదో తెలంగాణ ప్రజలకు సమాదానం చెప్పాలన్నారు. ఇంటికి ఏదో ఒక్క రకంగా సంక్షేమ పథకం అందుతుందన్నారు. తిన్న రేవు తలవాలని పెద్దలు అంటా రని, రాష్ట్రంలో ఇన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు రాష్ట్ర ప్రజలు కృతజ్ఞత చూపాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సి ఫారుఖ్ హుస్సేన్, మున్సిపల్ చైర్మెన్ మంజుల రాజనర్సు, కమిషనర్ రవిందర్‌రెడ్డి, సుడా చైర్మెన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి గోపాల్‌రావు కౌన్సిలర్లు అధికారులు పాల్గొన్నారు.



పింఛన్ల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న మంత్రి హరీష్‌రావు



నినాదాలు చేస్తున్న చుక్క రాములు, తదితరులు

# ఉద్యమాలకు సిద్ధం కావాలి

## సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చుక్క రాములు

**పటాన్‌చెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త:** విద్యుత్ పోరాట అమల వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమాలకు సిద్ధం కావాలని సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చుక్క రాములు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని శ్రామిక్ భవన్ లో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా చుక్కా రాములు చుక్కా రాములు అమరవీరులకు నివాళులర్పించి మాట్లాడుతూ 2వేల సంవత్సరంలోఅప్పటి టిడిపి ప్రభుత్వం కరెంటు చార్జీలు పెంచ దాన్ని నిరసిస్తూ ఉద్యమం జరిగిన విషయాన్ని గుర్తు చేశారు. నాటి ఉద్యమ పోరాటం మూలంగానే నేటికి విద్యుత్ చార్జీలు పెంచడానికి ప్రభుత్వాలు సాహసాలు చేయడం లేదన్నారు. కేంద్ర ప్రభుత్వం రైతుల నల్లచట్టాలు ఏడాదిపాటు పోరాడిన రైతులు చివరకు విజయం సాధించారని గుర్తు చేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సమస్యలు పరిష్కరించకుండా నిర్లక్ష్యం వహించడం తగదని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు పాండురంగారెడ్డి, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్‌రావు, సత్తిబాబు, రాజు, వేణు తదితరులు పాల్గొన్నారు.

## డెవలప్‌మెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్‌ను కలిసిన విద్యాసాగర్



**హుస్నాబాద్ రూరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ స్టాండింగ్ కమిటీ చైర్మన్, ఉత్తరప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి జగదంబికపాల్ శనివారం హన్మకొండలో జరిగిన బిజెపి ప్రజా సంగ్రామ యాత్ర ముగింపు కార్యక్రమానికి హాజరై హన్మకొండ లోని తాజ్ ఫ్యాలెస్ హోటల్‌లో ఉండగా ఆదివారం ఆయనను బిజెపి హుస్నాబాద్ మండల అధ్యక్షుడు చెక్కబండి విద్యాసాగర్ మర్యాదపూర్వకంగా కలసి పుష్పగుచ్చం అందజేశారు.



ఢిల్లీలో అందుకునే అవార్డును ఆహ్వాన పత్రం అందుకుంటున్న శ్రీనివాస్

## డాక్టర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన తుడుం శ్రీనివాస్

**గుమ్మడిదల, ఆగస్టు 28, ప్రభాతవార్త:** అంబేద్కర్ సంఘం సంగారెడ్డి జిల్లా జనరల్ సెక్రటరీగా విధులను నిర్వహిస్తున్న గుమ్మడిదల మండల కేంద్రంకు చెందిన తుడుం శ్రీనివాస్ బహుజన సాహితి అకాడమీ వారు నిర్వహించే అవార్డుకు ఎన్నికైనట్లు నేషనల్ అవార్డు సెలక్షన్ కమిటీ చైర్మన్ నల్ల రాధాకృష్ణ అవార్డు ఆహ్వాన పత్రాన్ని ఆదివారం రోజున హైదరాబాద్ లోని బహుజన సాహిత్య అకాడమీ జాతీయ కార్యాలయంలో అందించినట్లు తుడుం శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 13వ తేదీన దేశ రాజధాని న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ మూడవ నేషనల్ కాన్ఫరెన్స్‌లో దేశ నలుమూలల 26 రాష్ట్రాల నుండి సుమారు 2 వేల మంది డెలిగేట్స్ పాల్గొంటారని తెలిపారు. ఈ అవార్డు ప్రతిఏటా ప్రజా ఉద్యమకారులు, సంఘ సేవకులకు, కవులకు, స్వచ్ఛంద సేవా సంస్థలకు ఈ అవార్డు అందజేస్తారని తెలిపారు. ఈ అవార్డు రాకతో సమాజంపై మరింత సేవ చేసే అవకాశం తన భుజాలపై పడిందని, నాకు మరింత బాధ్యత గుర్తుచేశారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎం గౌతమ్, రాష్ట్ర కో-ఆర్డినేటర్ హనుమాండ్లు, విష్ణు, రాష్ట్ర ఉప అధ్యక్షుడు స్రామాట్ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆసరా పెన్షన్ కార్డుల పంపిణీ

### ఎంపిడివో కోట్ల విశ్వప్రసాద్

**కంది, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లోని ఆసరా పెన్షన్‌కార్డులను ఈనెల 29, 30వ తేదీలో లబ్దిదారులకు పంపిణి చేయనున్నట్లు ఎంపిడిఓ కోట్ల విశ్వప్రసాద్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించే కార్యక్రమంలో 28న ఆరుట్ల, బేగంపేట, బ్యాతోలా, చేరాలగూడెం, చిద్రుప్ప, ఎద్దుమైలారం, మక్తాల్లూర్, తోపు గండ, ఉత్తరపల్లి, చీర్యాల, ఎర్దనూరు, ఎర్దనూరుతండా, ఇంద్రకరణ్ గ్రామాల లబ్దిదారులకు పంపిణి చేస్తామన్నారు. ఈ నెల 30న మండల కేంద్రమైన కందితో పాటు మండలంలోని కశీపూర్, కవలంపేట, మామిడి పల్లి, తున్కిల తండా, వడ్డెరగూడెం తండా. జుల్‌కల్, కలివేముల గ్రామా లకు చెందిన లబ్దిదారులకు కార్డులు అందచేయడం జరుగుతుందన్నారు. అవకా శాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ వినతి చేశారు.

# మట్టి గణపతులనే పూజిద్దాం : ఎమ్మెల్యే

**మెదక్ మున్సిపాలిటీ, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

మట్టి గణపతినే పూజించి... ప్రకృతిని కాపాడుకుందామని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో గౌరవ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా మెదక్ శాసనస సభ్యులు పద్మాదేవేందర్‌రెడ్డి మెదక్ లో విత్తన గణపతులను పంపిణీ చేయడం జరిగింది. ఈ విత్తన గణపతిని ఆరోగ్య గణపతిగా పూజించి వినాయక చవితి సందర్భంగా ఈ విత్తన గణపతిని పూజించిన అనంతరం నిమజ్జనం చేసి మొలకెత్తిన మొక్కను నాటి తెలంగాణను హరితమయం చేయాలని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గంలో 5వేల మట్టి విత్తన గణపతి ప్రతిమలను అందజేశారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన కాలుష్యకారక రంగులతో నీరు కలుషితం కావడం వల్ల అనేక జీవరాశులు చనిపోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే మట్టి జీవం కోల్పోయే అకవాశం ఉందన్నారు. భగవంతుడు మట్టిలోనూ. చెట్టులోనూ, పుట్టలోనూ ఉంటాడని పేర్కొన్నారు. ప్రకృతిని కాపాడి మానవులకు దోహద పడితే అది మాధవసేవే అవుతుందన్నారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ప్రజానీకానికి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఆది దేవుడి రాష్ట్రంలో చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు రెండు కుండల నదుల కాలువలు ఆరుతున్నాయని పేర్కొన్నారు. అనుగ్రహంతో ముఖ్యమంత్రి చల్లని దీవెనలతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. మెదక్ పట్టణంలోని బ్రాహ్మణ సంఘం, వర్తక, వాణిజ్య సంఘం, కౌన్సిలర్లు టీఎన్జీవో సంఘం, ఇతర సంఘాల ప్రతినిధులు మట్టి విత్తన గణపతి ప్రతిమలను అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలు లావణ్యరెడ్డి, మున్సిపల్ చైర్మన్ తొడుపునూరు చంద్రపాల్, వైస్ చైర్మన్ ఆరెళ్ళ మల్లికార్జునగౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ అంజా గౌడ్, వైస్ చైర్మన్ పురం వెంకటనారాయణ, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు దింత నరేందర్, కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, కిషోర్, జయరాజు, శేఖర్, సమీరుద్దీన్, ఏడుపాయల దేవస్థానం డైరెక్టర్ రాగి చక్రపాణి, కోదండ రామాలయం ప్రధానార్చకులు శ్రీ భాష్యం మధుసూదనాచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి గడ్డమీది కృష్ణ గౌడ్, నాయకులు అశోక్, లింగారెడ్డి, గట్టేష్, నగేష్ తదితరులు ఉన్నారు.



విత్తన గణపతులను అందజేస్తున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి



మాట్లాడుతున్న మంత్రి హరీష్‌రావు

# కళ్లుండి చూడలేని కబోదులే బిజెపి నేతలు

## వాస్తవాలను ప్రజలకు చెప్పాలి

## మంత్రి హరీష్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

కాళేశ్వరం ప్రాజెక్టు దండగ అని దాని ద్వారా ఒక్క ఎకరం నీళ్లు పార లేదని బిజెపి నాయకులు చెబుతున్నారని.. కళ్లు ఉండి చూడలేని కబోదుల లెక్క.. దుర్మార్గంగా అబద్దాలు చెబుతున్నారని..అలాంటి అబద్దాల కోరులకు మీరే శిక్ష వేయాలని రాష్ట్ర అర్థిక,ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని విపంచి ఆటిటోరియంలో ఆదివారం సాయంత్రం డిఆర్‌డిఎ అధ ్వర్యంలో 2020-21 యాసంగి ధాన్యం కొనుగోలుకు సంబంధించిన కమీషన్ డబ్బులు రూ.11.72 కోట్ల చెక్కులను డా ్వక్రా మహిళ సంఘాలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వరంగల్‌కు వచ్చిన బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా, ఇటీవల మునుగోడుకు వచ్చిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారని వారి మాటల్లో అర్థం లేదన్నారు. కాళేశ్వరం ద్వారా భూమికి బరువయ్యేంత పంట దిగుబడి పెరిగిందన్నారు. కళ్ల ఉండి చూడలేని కబోదులు బిజెపి నేతలు అన్నారు. స్వచ్ఛ గ్రామ నిర్మాణానికి మీరే సారథులు అన్నారు. వారం రోజుల్లో వానాకాలం పంట 30 శాతం కమీషన్, నెలలోపు యాసంగి పంట 30 శాతం కమీషన్ డబ్బులు ఇప్పిస్తానని తెలిపారు. జిల్లా మహిళ సమాఖ్య భవనం, ఉమెన్ వర్కింగ్ హాస్టల్, మహిళ ప్రాంగణం కోసం రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయడం జరుగు తుందని 5 ఎకరాల స్థలంలో నిర్మాణం చేపట్టడం జరుగుతుందన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ ఫారూఖ్‌హుస్సేన్, జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ, మున్సిపల్ చైర్మన్ మంజులరాజనర్సు, సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, డిఆర్‌డిఓ పిడి గోపాల్‌రావు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు



ఈతకు వెళ్లి మృతి చెందిన ఇద్దరు యువకులు

## ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు మృతి

**పాపన్నపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఈతకు వెళ్లిన ఇద్దరు యువకులు నీట మునిగి మృతి చెందిన సంఘటన మండలపరిధిలోని కొడపాక గ్రామంలో శనివారం సాయంత్రం జరిగింది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కొలిచెలిమే నాగరాజు(20), పోతుల శ్రీరామ్(21)తోపాటు చెట్టమ్మాల్ల కిష్టయ్యలు కలిసి శనివారం సాయంత్రం ఎల్లరి గడ్డలు పొయ్యిల కట్టెలు తీసుకురావడానికి అడవి ప్రాంతానికి వెళ్లారన్నారు. పనిపూర్తి చేసుకుని తిరిగి ఇంటికి వస్తూ జీడిమిది కొత్త కుంట వద్ద ఈతకొట్టడానికి కుంటవైపు వెళ్లగా ప్రమాదావశాస్తు నాగరాజు, శ్రీరామ్‌లు నీట మునిగి పోగా కిష్టయ్య ప్రాణాలతో బయటపడ్డాడన్నారు. నాగరాజు, శ్రీరామ్‌లు రాత్రికి ఎంతకూ ఇంటికి చేరుకోకపోవడంతో ఆదివారం ఉదయం కుటుంబ సభ్యులు గాలిస్తుండగా కుంటగట్టుపై బట్టలు కనిపించడంతో పోలీసులను సమాచారం అందించగా ఎస్ఐ సిబ్బందితో చేరుకుని కుంటలోని రెండు మృతదేహాలను బయటలకు తీశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## చేపల వేటకు వెళ్లి వృద్ధుడు మృతి

**పాపన్నపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** చేపల వేటకువెళ్లి ఓ వృద్దుడు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కొత్త లింగాయపల్లిలో ఆదివారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గ్రామానికి చెందిన గండిగారి లింగయ్య(62) వ్యవసాయం చేసుకుంటూ జీవనాన్ని సాగిస్తున్నాడు. గురువారం సాయంత్రం చేపల వేటకు గ్రామ శివారులోగల నిజాంసాగర్ బ్యాక్ వాటర్ లోకి వెళ్లి ప్రమాదావశాస్తు నీటి మునిగి మృతి చెందాడు. కాగా శుక్రవారం ఉదయం నుంచి కుటుంబ సభ్యులు అతడి ఆచూకి కోసం వెతికినా ప్రయోజనం లేకపోయిందన్నారు. శనివారం సాయంత్రం గ్రామస్థులకు మంజీరా బ్యాంక్ వాటర ప్రాంతంలో బట్టలు, ఫోన్ కనిపించడంతో కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీసి పంచనామ నిర్వహించారు. మృతుడి కుమారుడు సాయిలు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్‌నారాయణ్ కుమార్ వివరించారు.

## విద్యుదాఘాతంతో వ్యక్తి మృతి

**చిన్నశంకరంపేట, ఆగస్టు 28,ప్రభాతవార్త:**

చిన్నశంకరంపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు విద్యుతాఘాతంతో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధి దరిపల్లి గ్రామంలో ఆదివారం జరిగింది. ఎస్ఐ సుభాష్‌గౌడ్ కథనం ప్రకారం... దరిపల్లి గ్రామానికి చెందిన భూపాల్(41), పద్మా దంపతులు కూలిపనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. శనివారం ఉదయం గ్రామశివారులో ఉన్న వ్యవసాయ బావి వద్ద చేపలు పట్టడానికి తమ్ముడు నాగయ్య, రవి, నర్సిలులతో కలిసి వేళ్లారు. బావిలో రవి, నర్సిలు చేపలు పడుతున్న క్రమంలో పైన ఉన్న భూపాల్ మోటారు విద్యుత్తు సర్వీసు తీగను చుడుతున్న క్రమంలో తీగ తేలి ఉండటాన్ని గమనించకోవడంతో విద్యుతాఘాతానికి గురైనాడు. పక్కనే ఉన్న తమ్ముడు నాగయ్య కర్ర సహయం తో బలంగా తీగను కొట్టడంతో భూపాల్ పక్కకు పడిపోయాడు. వెంటనే వెల్దుర్తి మండలంలోని ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మార్గమద్యలో భూపాల్ మృతి చెందాడు. భార్య పద్మా ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకోని, మృతదేహన్ని రామాయంపేటలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు.

## వృద్ధుడి ఆత్మహత్య

**బెజ్జంకి, అగస్టు 28, ప్రభాతవార్త:** అనారోగ్య సమస్యలతో వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘన ఆదివారం మండలంలోని గుండారం గ్రామంలో జరిగింది. మృతుడు మ్యాదరి నర్సయ్య(75) కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మృతుడు నర్సయ్య ఇంట్లో ఒంటరిగా జీవిస్తున్నాడని.. ఇటీవల గత కొంత కాలంగా కొన్ని అనారోగ్య సమస్యలతో బాదపడుతూ ఆదివారం ఉదయం ఇంట్లో ఉరివేసుకుని అత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. కూతురు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ ఎల్లయ్య తెలిపారు.

## వచ్చే నెల 3న రాజుగురుస్వామిని సత్కరించనున్న తమిళనాడు విశ్వవిద్యాలయం

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఆసియా వేదిక్ కల్చర్ రీసెర్చ్ విశ్వవిద్యాలయం వచ్చే నెల 3వ తేదీన నగరానికి చెందిన రాజు గురుస్వామికి డాక్టరేట్ అవార్డుతో సత్కరించనుంది. ఈ సందర్భంగా అయన అభిమానులు, స్నేహితులు, బంధువులు రాజు గురుస్వామిని కలిసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నేతలు, గురుస్వాములు సుదగాని లక్ష్మణ్‌గౌడ్, దూసరి వెంకటేష్‌గౌడ్, ఎం. సతీష్‌చంద్రగౌడ్, పరమేష్‌గౌడ్, బాజా రాజు గురుస్వామి, గడ్డం సతీష్‌గౌడ్, బుచ్చనోళ్ల రాజు గౌడ్ తదితరులు రాజుగురుస్వామిని కలిసి శాలువ, పూలమాలతో ఘనంగా సత్కరించారు.



రాజు గురుస్వామిని అభినందిస్తున్న సుదగాని లక్ష్మణ్‌గౌడ్, దూసరి వెంకటేష్‌గౌడ్, సతీష్‌చంద్రగౌడ్, పరమేష్‌గౌడ్ తదితరులు

## కంటోన్మెంట్ బోర్డు అభివృద్ధికి నిరంతరం కృషి : రామక్రిష్ణ

**కంటోన్మెంట్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని కంటోన్మెంట్ బోర్డు సివిలియన్ నామినేటెడ్ మెంబర్ జె.రామక్రిష్ణ తెలిపారు. ఆదివారం 5వ వార్డు కాగకడూ లోఖ్మ నగర్ ప్రాంతాల్లో లక్షలాది రూపాయల వ్యయంతో ఏర్పాటు చేయనున్న సీసీరోడ్డు నిర్మాణం పనులను ప్రారంభించారు. బస్తీలో నెలకొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మంచినీటి ఎద్దడి తీవ్రంగా ఉందని ఆయన దృష్టికి తెచ్చారు. కాలనీల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను దశాల వారిగా పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ నాయకులు సదానంద్, శంకర్, రఘు, బాలయ్య, బిజెపి నాయకులు సతీష్ కుమార్, విజయ్ యాదవ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు పనులు ప్రారంభిస్తున్న రామక్రిష్ణ

## వృద్ధ మహిళలకు ప్రతి పౌరుడు సహకరించాలి

**సైఫాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** పేదరికంలో మగ్గిపోతున్న వృద్ధ మహిళలకు సమాజం నుంచి ఆశించినంతగా సహకారం పొందలేకపోతున్నారని అలాంటి వారికి సహకారం అందించేందుకు ప్రతి పౌరుడు అండగా ఉంటామని ప్రతిజ్ఞ చేయాలని శ్రీకర సత్య సేవా సహకార సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు, హైకోర్టు న్యాయవాది నూతి శ్రీకర్‌శర్మ విజ్ఞప్తి చేశారు. వినాయకచవతి పండు గను పురస్కరించుకుని ఆదివారం నాడిక్కడ వృద్ధ మహిళలకు చీరెలు ఉచితంగా పంపిణి చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు. మహిళలు ఎక్కడ పూజింపబడతారో ఆ దేశం అభివృద్ధి చెందుతుందని, వృద్ధ మహిళలపట్ల చిన్న చూపు చూడరాదని, నిర్లక్ష్యం చేయరాదని, వారి సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలుస్తాయని ఆయన తెలిపారు. వినాయకచవితి పండుగను శాంతియుతంగా భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. మహిళలు అన్ని రంగాలలో రాణించాలని, ఇప్పటికే అనేక రంగాలలో ముందున్నారని పురుషులతో పోటిపడుతున్నారని ఇంకా అభివృద్ధి చెందాలని ఆయన అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య సభ్యుడు మనిగండ్ల శ్రీనివాస్‌గుప్తా తదితరులు పాల్గొన్నారు.



చీరెలు పంపిణి చేస్తున్న శ్రీకర్‌శర్మ

## పేద ప్రజల వైద్యఆరోగ్య సేవలకు సంజీవిని సిఎంఆర్ఎఫ్
### - ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్

**చిక్కడపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త :** పేద ప్రజల వైద్య ఆరోగ్య సేవలను అందించడానికి ముఖ్యమంత్రి సహాయ నిధి(సిఎంఆర్ఎఫ్) ఎంతో తోడ్పాటును అందిస్తోందని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్ అన్నారు. ఆదివారం బాగ్‌లింగంపల్లి నైబర్‌హుడ్ కమ్యునిటీ హాల్‌లో 9 మంది లబ్దిదారులకు సిఎంఆర్ఎఫ్ కింద మంజూరైనా చెక్కుల ను పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ యువనేత ముఠాజైసింహా, రామ్‌నగర్ డివిజన్ టిఆర్ఎస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్.మోజెస్, మన్నె దామోదర్‌రెడ్డి, సీనియర్ పార్టీ నేతలు ఆర్. జయదేవ్, ముదిగొండ మురళీ, ఎర్రం శేఖర్, ఎం.వి.జనార్దన్, టెంపుల్ జనార్దన్, ముచ్చకుర్తి ప్రభాకర్, డ్యాన్సర్ మహేష్, నితిన్ తదితరులు పాల్గొన్నారు. పేద ప్రజలకు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు కోటాది రూపాయలను ముషీరాబాద్ నియోజకవర్గంలోని వివిధ డివిజన్‌లకు చెందిన అర్హులైన లబ్దిదారులకు అందించడం జరిగిందన్నారు.



చెక్కులను లబ్దిదారులకు అందిస్తున్న ముఠాగోపాల్

## ఆంక్షల పేరుతో గణేష్ మండపాల నిర్వాహకులను ఇబ్బంది పెట్టొద్దు : వినయ్‌కుమార్

**చిక్కడపల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త :** గణేష్ నిమజ్జనోత్సవాలను ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు మండపాల నిర్వాహకులకు పోలీసులు సహకరించాలని భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ముషీరాబాద్ నియోజకవర్గం కన్వీనర్ ఎ.వినయ్‌కుమార్ కోరారు. హిందూ హిందు మనోభావాలు దెబ్బతీసే విధంగా పోలీసులు వ్యవహరించకూడదని, హిందువుల పండుగలు వచ్చేసరికి పోలీసులు ఆంక్షలు గుర్తుకొస్తాయని, మిగతా మతాలకు వచ్చేసరికి ఎటువంటి ఆంక్షలు ఉండవని, ఈ విధంగా పోలీసులు హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గణేష్ విగ్రహాల ఎత్తు విషయంలోగాని, అనుమతుల విషయంలో గానీ మండపాల నిర్వాహకులను ఇబ్బందులకు గురిచేయవద్దని సూచించారు. హిందువుల మనోభావాలను కాపాడేందుకు పోలీసులు ప్రయత్నించాలే తప్ప ఈ విధంగా ఇబ్బందిపెట్టవద్దని సలహా ఇచ్చారు. మండపాల నిర్వాహకులు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే 7799819991 ద్వారా సమాచారం అందించవచ్చని కోరారు.

## ఎస్‌ఏఈ ఇండియా హైదరాబాద్ డివిజన్ నూతన కార్యవర్గం

**తార్నాక, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీలో ఎస్ఏఈ.. ఇండియా హైదరాబాద్ డివిజన్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేసిన ప్రొ.ఉమా మహేశ్వర్ మాట్లాడుతూ ఈ సొసైటీలో రాష్ట్ర వ్యాప్తంగా అధ్యాపకులు, పారిశ్రామిక వేత్తలు, శాస్త్రవేత్తలు, ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు, విద్యార్థులు సభ్యులుగా ఉంటారని చెప్పారు. 20 మందితో హైదరాబాద్ డివిజన్ నూతన కమిటీని ప్రకటించినట్లు చెప్పారు. రాష్ట్రంలో విద్యార్థులు నూతన ఆవిష్కరణలు చేసి స్టార్టప్స్ ఆవిష్కరించే విధంగా ప్రోత్సహిస్తామని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రత్యే కార్యచరణ ప్రకటిస్తామని చెప్పారు. ఎలక్ట్రికల్ వాహనల రంగంలో అనేక ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. వాటిని విధ్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్ర్యక్రమంలో ఓ.యూ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొ. శ్రీరామ్ వెంకటేష్, నూతన కమిటి డా. గురురాజ్, డా. శ్రీనివాస్ శర్మ, పాండురంగారావు, డా. శ్రీనివాస్‌రావు, రవీందర్‌రావు తధితరులు పాల్గొన్నారు.



సమావేశంలో నూతన కమిటీ సభ్యులు

## ఆహ్లాదపరిచిన హైదరాబాద్ జిందాబాద్ కల్చరల్ ఫెస్టివల్

**రవీంద్రభారతి, ఆగస్టు 28, ప్రభాతవార్త :** 75 వసంతాల స్వతంత్ర భారత వజ్రోత్సవాల ను పురస్కరించుకొని హైదరాబాద్ జిందాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు జరిగిన కల్చరల్ ఫెస్టివల్-2022 ఆహ్లాదకరంగా సాగింది. ఈ కల్చరల్ ఫెస్టివల్‌లో భారత స్వాతంత్ర్య వీరులను స్మరిస్తూ పుణ్యభూమి నాదేశం, పర్యావరణ ప్రాధాన్యతను తెలియజెప్పే అమ్మ ఆమని కళారూపాలు, కేరళ సంప్రదాయ నృత్య రూపం, ఫోర్‌లెగ్ కిరణ్ కళాప్రదర్శనలు, చొక్కాపు వెంకటరమణ మ్యాజిక్ షో, మిమిక్రీ కళాకారుడు మల్లం రమేష్‌చే మాట్లాడే బొమ్మ, యువత విద్యార్థులచే భరతనాట్య, శాస్త్రీయ, జానపద నృత్య వివిధ కళాప్రదర్శనలు ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకొని, కనువిందుచేస్తూ మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమానికి ముషీరాబాద్ శాసనసభ్యుడు ముఠా గోపాల్, సీనియర్ పాత్రికేయుడు పాశం యాదగిరి, హైదరాబాద్ జిందాబాద్ అధ్యక్షుడు ఎన్.అంజయ్య, టీఎస్ఆర్టీసీ సీనియర్ పి.ఆర్ మేనేజర్ కిరణ్‌రెడ్డి, డా. జయసూర్య, ఐలు నాయకుడు కె.పార్థసారథి, నగర కార్యదర్శి కె.నాగలక్ష్మి తదితరులు పాల్గొని కళాప్రదర్శనల్లో పాల్గొన్న కళాకారులను ఎంతగానో అభినందించి మెమెంటోలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి మల్లం రమేష్, ఆర్.సైదులు సమన్వయకర్తలుగా వ్యవహరించి కార్యక్రమాన్ని విజయవంతంగా నడిపించారు.



కళాకారులకు మెమెంటోలను అందసేస్తున్న ముఠాగోపాల్ తదితర అతిథులు

## ఆలయ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి
### - మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

**అడ్డగుట్ట, ఆగస్టు 28, ప్రభాతవార్త :** గణేష్ దేవాలయం కమిటీ ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఆలయ అభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని రాష్ట్ర పశుసంవర్ధక, పాడిపరి శ్రమలు, సినిమాటోగ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఆదివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ కమిటీ సభ్యులు, ఆలయ సిబ్బంది మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. గణేష్ దేవాలయం కమిటీ పదవీ కాలం ప్రస్తుతం పూర్తి కాగా తిరిగి అదే కమిటీని 6 నెలల పాటు కొనసాగిస్తూ దేవదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో చైర్మన్ ఎస్.ఎస్.జయరాజ్, ,సభ్యులు హన్మంత్ రావ్ యాదవ్, సత్య నారాయణ, మహేందర్, సాయిప్రకాశ్, వజీర్ మోహన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణేష్ నవరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను మంత్రి తలసానికి అందజేశారు.



ఆహ్వాన పత్రికను అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

## గంగపుత్రుల సంక్షేమానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు
### - ఎమ్మెల్యే కాలేరు కాలేరు వెంకటేష్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** గంగపుత్రుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ తెలిపారు. ఆదివారం అంబర్‌పేట్ మున్సిపల్ మైదానంలో అంబర్‌పేట్ గంగతెప్పోత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గంగ తెప్పోత్సవ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, కార్పొరేటర్లు దూసరి లావణ్య శ్రీనివాస్‌గౌడ్, ఉమారమేష్ యాదవ్, బిజెపి నేత బి.వెంకట్‌రెడ్డి తదితరులతో కలిసి స్థానిక ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ హాజరై గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగమ్మ ఆశీస్సులతో రాష్ట్రం సుబిక్షంగా ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, చెరువులు ,కుంటల్లో సిఎం కెసిఆర్ మత్స్య సంపదను సృష్టించి మత్స్యకారుల బతుకుల్లో వెలుగులు నింపి వారి ఆర్థికంగా బలోపేతం చేయడానికి కృషి చేస్తున్నారన్నారు. ఈసందర్భంగా పలు శివాలయాల్లో గంగపుత్రలు గంగమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి అంబారీపై తెప్పను పోతరాజుల విన్యాసాల మధ్య బోనాలతో ఊరేగింపు నిర్వహించి హుసేనసన్‌సాగర్‌లో వదిలారు. ఈ కార్యక్రమంలో గంగపుత్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కాలేరు, ముఠాగోపాల్

## బిసి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి
### - రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య

**సైఫాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చైతన్యవంతమైన బ్యాంకు ఉద్యోగులు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌ల కోసం ఉద్యమించాలని, పార్లమెంట్ ఎదుట భారీ ప్రదర్శన చేపట్టాలని పిలుపునిచ్చారు. ప్రమోషన్‌లలో రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంట్‌లో కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతానని ఆయన హామీ ఇచ్చారు. ఆదివారం జరిగిన సేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఓబిసి ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఆర్.కృష్ణయ్య ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సమావేశానికి అసోసియేషన్ అధ్యక్షుడు కొమిరిశెట్టి రాజు అధ్యక్షత వహించగా సమావేశంలో ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, ఒరిస్సా తదితర రాష్ట్రాలకు చెందిన ఉద్యోగులు, బ్యాంకు మేనేజర్లు, అధికారులు పాల్గొన్నారు. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని రాజ్యాంగ బద్ధమైన మండల్ కమిషన్, పార్లమెంట్ కమిటీ చైర్మన్ చాచియప్పన్ కమిటీ సిఫార్సు చేసిందని, అలాగే సుప్రీంకోర్టు కూడా ప్రమోషన్‌లలో రిజర్వేషన్‌లు కల్పించాలని తీర్పు ఇచ్చిందని గుర్తుచేశారు. ఈ సమావేశంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి డిబి కళాశెట్టి, బిజెపి ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి నిఖిల్ ఆనంద్, తమిళనాడు ఓబిసి నేత జి.కరుణానిధి, ఎస్.అయ్యప్పస్వామి, రాష్ట్ర మహిళా కో-ఆపరేటివ్ అభివృద్ధి కార్పోరేషన్ చైర్‌పర్సన్ ఆకుల లలిత, వెంకటరమణ, దానకర్ణాచారి తదితరులు ప్రసంగించారు.



సమావేశంలో ప్రసంగిస్తున్న ఆర్.కృష్ణయ్య

## లయన్స్ క్లబ్ హైదరాబాద్ హెల్త్‌సిటీ ప్రెసిడెంట్‌గా పరుపాటి శ్రీనివాస్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** సేవా కార్యక్రమాలతోపాటు, పేద ప్రజల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించి వైద్యశిబిరాలు, నిత్యావసర సరుకులు పంపిణీ చేసిన లయన్ పరుపాటి శ్రీనివాస్‌రెడ్డిని లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్ హెల్త్‌సిటీ డిస్ట్రిక్ట్ 320ఏ రీజియన్ ఫోర్‌జోన్ వన్ ప్రెసిడెంట్‌గా నియామకమయ్యారు. ఆదివారం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయనతోపాటు రీజియన్ ప్రతినిధులు ప్రమాణస్వీకారం చేశారు. కరోనా సమయంలో శ్రీనివాస్‌రెడ్డి చేసిన సేవలు మరువలేనివని మాజీ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ దేవేందర్ బండారి కొనియాడారు. రీజియన్ సెక్రటరీగా లయన్ రాజశేఖర్, ట్రెజరర్‌గా లయన్ సంపత్ నియామకమయ్యారు. నూతన సభ్యులను రీజియన్ సభ్యులు అభినందించారు. ఈకార్యక్రమంలో మాజీ గవర్నర్ లయన్ డి.కోటేశ్వర్‌రావు, టి.అంజయ్య, గంట రామిరెడ్డి, ఎన్ఆర్ఆర్ డైరెక్టర్ కటారి రమేష్, జేఎంజీ డైరెక్టర్ నీలిమారావు పాల్గొన్నారు.






బోయిన్‌పల్లి చౌరస్తాలో వేదికను పర్యవేక్షిస్తున్న జంపన ప్రతాప్

## నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

**కంటోన్మెంట్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** గణేష్ నవరాత్రి మహోత్సవాలను బోయిన్‌పల్లి చౌరస్తాలో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నట్లు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని రణాప్రతాప్ యువసేన ఆధ్వర్యంలో బోయిన్‌పల్లి చౌరస్తాలో ఏర్పాటు చేయనున్న గణేష్ మండపం వేదికను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జంపన మాట్లాడుతూ ఈ సారి భక్తప్రహ్లాద చరిత్ర పై ప్రత్యేక ప్రదర్శన ఉంటుందన్నారు. భక్తులను ఆకర్షించే విధంగా మండపాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండప నిర్వాహకులు గోవర్ధన్ రెడ్డి, రాము, అనీల్, దయానంద్, నాగరాజు, వేణు, క్రిష్ణ, క్రాంతీ, వరప్రసాద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ దేవాలయం వద్ద భక్తులకు అన్నదానం

**అఫ్జల్‌గంజ్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** చారిత్రాత్మకమైన ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారికి ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్త, తెలంగాణ భజరంగ్‌సేనా సోషల్‌మీడియా ఇన్‌చార్జ్ ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నదానం చేశారు.



అన్నదానం చేస్తున్న ఎమ్మెల్సీ బొగ్గారపుదయానంద్‌గుప్త, ఎన్.ఆర్.లక్ష్మన్‌రావుగుప్త

## కానిస్టేబుల్ రాత పరీక్షల సెంటర్లను పర్యవేక్షించిన
### - నగర సీపీ సీవీ ఆనంద్



**తార్నాక, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ఉస్మానియా యూనివర్సిటీలో ఆర్ట్స్ కాలేజ్‌లో జరిగిన కానిస్టేబుల్ రాత పరీక్షా సెంటర్లలో నగర సీపీ సీవీఆనంద్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రిలిమినరీ పరీక్షలు ఏవిధంగా జరుగుతున్నాయో తెలుసుకున్నారు. అన్ని సెంటర్లలో ఆయన పర్యవేక్షించారు. పేద, మధ్య తరగతి నిరుద్యోగులను పోలీస్ చేయాలనే లక్ష్యంతో ఎంతో వ్యయంతో నగరంలో 5 జోన్లలో 7వేల మందికి మూడు నెలల పాటు మంచి ఫ్యాకల్టిలతో ప్రీరిక్రూట్ మెంట్ ద్వార శిక్షణ ఇప్పించడం జరిగిందన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న వారు మంచి ఫలితాలు కైవసం చేసుకుంటారనే ఆశాభావం వ్యక్త పరిచారు. ఈ కార్యక్రమంలో ఓ.యు విసి ప్రొ. రవీందర్, రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మినారాయణ, నగర జాయింట్ సీపీ డా. రమేష్‌రెడ్డి, అడిషనల్ కమీషనర్ శ్రీనివాస్‌రెడ్డి, ఏసీపీ ఆకుల శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్ రమేష్ నాయ క్, సుల్తాన్ బజార్ ట్రాఫిక్ ఏసీపీ సంపత్‌కుమార్, నల్లకుంట ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ వెంకటయ్య, ఎస్సై లు లక్ష్మినారాయణ, జయానందం, ట్రాఫిక్ ఏఎస్ఐ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

**ఉస్మానియా యూనివర్సిటీ మరిచిపోలేని జ్ఞాపకాలను అందించింది : సీపీ**

తాను 1989లో ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్‌లో ఎంఎ ఎకనామిక్స్ చదివానని తనకు గోల్డ్‌మెడల్ వచ్చిందని, రెండు రోజులకే హైదారాబాద్ స్టడీ సర్కిల్‌లో కోచింగ్ తీసుకున్న తనకు ఐపీఎస్ కూడ వచ్చిందని తన జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

## టిఆర్ఎస్ పార్టీలో చేరిక

**యూసుఫ్‌గూడ, ఆగస్టు 28, ప్రభాతవార్త :** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను చూసి ఆకర్షితులై పెద్ద సంఖ్యలో టిఆర్ఎస్ పార్టీలో చేరడం జరుగుతుందని కార్పోరేటర్ సబీహాగౌసుద్దీన్ అన్నారు. ఆదివారం పర్వత్‌నగర్‌కు చెందిన సి.బ్రహ్మాతో పాటు అతని మిత్ర బృందం పెద్ద ఎత్తున కార్పోరేటర్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలోచేరారు. చేరిన వారిలో రాంబాబు, మల్లేష్, జంగారెడ్డి, బాలకృష్ణ, రాజు, వెంకటేష్, శామ్‌సుందర్‌రెడ్డి, పవన్‌లతో పాటు పెద్ద ఎత్తున టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా కార్పోరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడ్డాక ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. ముఖ్యంగా కళ్యాణ లక్ష్మీ, షాదీముబారక్, దళిత బంధు, డబుల్ బెడ్‌రూం ఇళ్ళు, అవసరఫించన్లు, ప్రతి ఇంటికి మంచినీటి సరఫరా కరెంటు కోత లేకుండా చూడటం ఒంటరి మహిళలకు ఫించన్లు, రైతు బంధు, రైతు భీమ తదితర వంటి పథకాలను ప్రవేశపెట్టారని గుర్తుచేశారు. అదేవిధంగా డివిజన్‌లో కోట్లాది రూపాయలతో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని పేర్కొన్నారు. టిఆర్ఎస్ పార్టీలో నాయకులు కార్యకర్తలకు సముచిత స్థానం ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం మైనార్టీసెల్ అధ్యక్షులు ఎమ్‌డి గౌసుద్దీన్ డివిజన్ టిఆర్‌సెల్ అధ్యక్షులు లింగాల ఆయిలయ్య, కోఆర్డినేటర్ వీరారెడ్డి, నాగుల సత్యం, ఆవుల సంజీవ, దేవిరింటి మస్తాన్‌రెడ్డి, శివ, యోగిరాజు స్వామి, రాజు,విష్ణు, రోనంకి జగన్నాధం, శ్రీనువాస్‌రెడ్డి, శ్యామ్ సుందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కార్పొరేటర్ సబీహాగౌసుద్దీన్ సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న బ్రహ్మా

## ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాలి

**సైఫాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో తక్షణమే ప్రభుత్వ పాఠశాలలను బాగు చేయాలని, పాత బడులకు మరమ్మత్తులు చేయాలని తెలంగాణ బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల బాగోగుల కోసం మన ఊరు-మనబడి నామకరణ చేసిన పథకానికి ప్రభుత్వం నామరూపాలు లేకుండా చేస్తున్నదన్నారు. బడ్జెట్‌లో కెటాయించిన 7300 కోట్ల నిధులను విడుదల చేయాలని ఆ యన కోరారు. బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్‌ల విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## బిసిల సమస్యలపై మాట్లాడకుండా బిజెపి అధికారంలోకి రావడం కలే
### బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త :** తెలంగాణలో జరగబోయే మునుగోడు ఉప ఎన్నికల కోసం కేంద్రహోంశాఖ మంత్రి అమిత్‌షా, పార్టీ జాతీయ అధ్యక్షులు జెపి నడ్డాలు హాజరవుతున్న బహిరంగసభల్లో జనాభాలో 60శాతం ఉన్న బిసి సమస్యలపై మాట్లాడకుండా బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావడం కలగానే ఉంటుందని బిసి సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. ఆదివారం బిసిభవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లడుతూ రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడానికి విస్తృతంగా రాష్ట్రంలో పర్యటిస్తున్న అమిత్‌షా, నడ్డాలు, రాష్ట్రంలో ఉన్న బిసిల కులగణన గురించి, చట్టసభల్లో రాజకీయ రిజర్వేషన్, ప్రత్యేక మంత్రిత్వశాఖ, ప్రైవేట్‌రంగంలో బిసిలకు రిజర్వేషన్ల అంశంపై బిజెపి వైఖరి స్పష్టం చేయకుండా అరవైశాతం ఉన్న బిసిల ఓట్లు అడిగే నైతికహక్కు లేదన్నారు. బిజెపికి బిసిల ఓట్లు కావాలే తప్పవారి సమస్యలు పట్టవని నిలదీశారు. మునుగోడులో అమిత్‌షా ప్రసంగంలో ఒక్కనిమిషం కూడా..అదేవిధంగా ప్రజాసంగ్రామ యాత్రసభలో జెపినడ్డా సైతం బిసిల గురించి మాట్లాడకపోవడం విడ్డూరమన్నారు. జనాభా దామాషా ప్రకారం బిసిలకు అరవైశాతం రావాల్సిన రిజర్వేషన్లు 27శాతం అమలు చేస్తూ అన్ని రంగాల్లో అన్యాయం చేస్తున్నాని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావాలంటే మండల కమిషన్ సిఫారస్సును వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. బిసిల సమస్యలను పరిష్కరించకుండా రాష్ట్రంలో ఎన్ని సభలు, యాత్రలు చేసినా లాభం లేదని స్పష్టం చేశారు. బిజెపిలో ఉన్న ప్రజాప్రతినిధులు పార్టీపై ఒత్తిడి తీసుకువచ్చి బిసిలకు అనుకూలమైన నిర్ణయాలు చేయడంలో కీలకపాత్ర పోషించాలని కోరారు. ఈసమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం, విద్యార్థి సంఘం కేంద్రకమిటీ అధ్యక్షులు విక్రంగౌడ్, సింగం నగేష్, గౌతమి, రాజేందర్, రాజు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్, సదానందం, విక్రంగౌడ్ తదితరులు

## కాలుష్య నివారణకు మట్టి గణపతులను పూజించాలి



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కావ్యారెడ్డి



మట్టి విగ్రహాలను పంపిణీ చేస్తున్న మంత్రి తలసాని



మట్టి గణపతులను పంపిణీ చేస్తున్న కొంతం దీపిక

**మెహిదీపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త :** మట్టి గణపతే మహా గణపతని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గంగాపురం కిషన్‌రెడ్డి సతీమణి గంగాపురం కావ్యారెడ్డి అన్నారు. నాంపల్లి నియోజకవర్గం గుడిమల్కాపూర్ డివిజన్ ఎస్‌బిఐ కాలనీలోని కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం అటల్ బిహారి వాజ్‌పేయి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై స్థానికులకు మట్టి గణపతులను అందజేసి మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మట్టి గణపతులను పూజించాలని కోరారు. మట్టి గణపతి యొక్క ప్రాముఖ్యతను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో గుడిమల్కాపూర్ డివిజన్ కార్పొరేటర్ దేవర కరుణాకర్, బీజేపీ నగర మహిళా మోర్చ నాయకురాలు రజిణి, సీనియర్ నాయకులు అనీల్, నామ యాదగిరినేత, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి గుడిమల్కాపూర్ డివిజన్ కన్వీనర్ రాచకొండ శ్రీకాంత్ సాగర్, అటల్ బిహారి వాజ్‌పేయి ఫౌండేషన్ నిర్వాహకులు, కాలనీ వాసులు స్థానికులు పాల్గొన్నారు.

**సికింద్రాబాద్ :** మట్టి విగ్రహాలను పూజించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పిలుపునిచ్చారు. ఆదివారం బన్సీలాల్‌పేట్ డివిజన్ పరిధిలోని పద్మారావునగర్ పార్క్‌లో జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రుల సందర్భంగా 6లక్షల మట్టి విగ్రహాలను జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డుల ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. సికింద్రాబాద్ జోన్ పరిధిలో 42 వేల విగ్రహాల పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారీస్, హానికరమైన కలర్స్‌తో చేసిన విగ్రహాలతో పర్యావరణం దెబ్బతినే అవకాశం ఉన్నందున మట్టి విగ్రహాలను ప్రతిష్టించాలని కోరారు.

**వనదుర్గా మాతకు పూజలు :** పద్మారావునగర్ పార్క్‌లోని వనదుర్గా మాతను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ దర్శించుకొని పూజలు నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కార్పొరేటర్ హేమలత, పద్మారావు నగర్ టీఆర్ఎస్ ఇన్‌చార్జి గుర్రం పవన్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు వెంకటటేషన్ రాజు, మాజీ కార్పొరేటర్ సావిత్రి, వాకర్స్‌క్లబ్ సెక్రటరీ చంద్రశేఖర్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, బాబూరావు, శైలేందర్, బాల్‌రెడ్డి, చక్రధర్ యాదవ్, ప్రేమ్, మహేష్, మహేందర్, లక్ష్మీపతిలు పాల్గొన్నారు.

**కంటోన్మెంట్ :** గణేషష్ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులు మట్టి గణపతులను పూజించాలని మోండా డివిజన్ కార్పోరేటర్ కొంతం దీపిక తెలిపారు. ఆదివారం మోండా మార్కెట్‌లోని సోలాపూర్ స్వీట్ హౌజ్ వద్ద భక్తులకు మట్టి గణపతులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్‌వైజర్లు నర్సింగ్ రావ్, బాలక్రిష్ణ పాల్గొన్నారు.

**హైదరాబాద్ :** పర్యావరణ పరిరక్షణకు మట్టి విగ్రహాలను మాత్రమే ఉపయోగించి అందరు సహకరించాలని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావ్యారెడ్డి విజ్ఞప్తి చేశారు. వినాయకచవితిని పురస్కరించుకుని ఆదివారం గంగానగర్‌లో మట్టి వినాయకుడి విగ్రహాలను అమె పంపిణి చేసి మాట్లాడారు. వినాయకుడు మట్టి విగ్రహాలను పూజించి పర్యావరణను కాపాడాలని పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్‌రావు, నాయకులు మూల రవీందర్‌గౌడ్, రామచందర్, కె.రవీందర్, కనకమ్మ, చందు, బద్రి, సునీల్, శ్రీనివాస్, వంశీ, బసవరాజు, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మురికికాలువలను పరిశీలిస్తున్న చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న

## హుస్నాబాద్ పట్టణంలో 'సీజనల్' శుద్ధి ....!

**హుస్నాబాద్ టౌన్, ఆగస్టు 28, ప్రభాతవార్త**

ప్రజలకు ఎలాంటి వ్యాధులు అంటకుండా ఉండేందుకు ముందస్తుగా హుస్నాబాద్ పట్టణంలో శుద్ధి కార్యక్రమాన్ని హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న చేపట్టారు. ఆదివారం రోజున హుస్నాబాద్ పట్టణంలోని 11, 20వ వార్డులలో మున్సిపల్ శాఖో పాటు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్‌కుమార్ సూచనల మేరకు పదిగంటల పది నిమిషాలకార్యక్రమంలో ఆకుల రజితవెంకన్న పాల్గొని మురికికాలులు, వీధులు, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకుకు తగిన జాగ్రత్తలను సూచించారు. ఈ సందర్భంగా వార్డుల్లోని వీధుల్లోని పరిసరాల్లోని గృహాల్లోనూ, మురికికాలువల్లోనూ బ్లీచింగ్‌పొడర్, మాలతీన్, దోమల నివారణ మందు, అయిల్‌బాల్ స్ప్రేను చల్లించారు. గృహాల్లో నివాసముండే వారు ప్రధానంగా పూలకుండీలతో పాటు, వివిధ పాత్రల్లో నిల్వ ఉంచిన నీటిని తక్షణమే తొలగించాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమం నిరంతరం కొనసాగించాలని సూచించారు. ఇలా నిల్వ ఉంచితే అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ప్రమాదకరమైన డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా లాంటి అంటువ్యాధులు ప్రభలుతాయని ఆకుల రజితవెంకన్న హెచ్చరించారు. ప్రతీ పొరుడు వారంలో ఒకరోజు పదినిమిషాల పాటైనా పరిసరాల పరిశుభ్రతను ఖచ్చితంగా పాటించాలని ఆకుల రజితవెంకన్న విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైస్‌చైర్మన్ అయిలేని అనితశ్రీనివాసరెడ్డి, కౌన్సిలర్లు వాల సుప్రజ నవీన్‌రావు, దొడ్డి శ్రీనివాస్, బొజ్జ హరీష్, గూల్ల రాజు, మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు అయిలేని శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొనా న్నరు.

## ముదిరాజ్‌ల హక్కుల సాధనకై ఉద్యమించాలి

**సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు**



వట్టిపల్లిలో నియామకపత్రంఅందజేస్తున్న రాగుల రాజు, హేమ సురేష్

**జగదేవ్‌పూర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):** హక్కుల సాధనకై ప్రతి ముదిరాజ్ బిడ్డ ఉద్యమించాలని సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు అన్నారు. ఆదివారం వట్టిపల్లి, తీగుల్‌నర్సాపూర్, జంగంరెడ్డిపల్లి గ్రామాల్లో ముదిరాజ్ సంఘం నూతన కమిటీల ఎన్నికపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్‌ల సమస్యలపై సమిష్టిగా ఉద్యమించాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల నూతన కమిటీలను ఎన్నుకున్నారు. వట్టిపల్లి గ్రామ అధ్యక్షుడిగా చింతల బాలరాజు, తీగుల్ నర్సాపూర్ గ్రామ అధ్యక్షుడిగా గాడిచర్ల సత్యనారాయణ, జంగంరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షుడిగా పునుకు కొండయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వారికి మండల అధ్యక్షుడు రాజు, మండల యువజన ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు హేమ సురేష్‌లు నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి బిక్షపతి, మండల ముదిరాజ్ సంఘం ముఖ్య సలహాదారులు రాగుల బలరాం, కోశాధికారి కొంపల్లి శ్రీను, మండల ఉపాధ్యక్షుడు రవి, రాజు, యూత్ ప్రధాన కార్యదర్శి పరమేశ్వర్, ఉపాధ్యక్షుడు బరిగె చంద్రశేఖర్, వివిధ గ్రామాల ముదిరాజ్ సంఘం నాయకులు చిలుముల నాగయ్య, బాలకిషన్, బరిగె నర్సింలు, పిట్టల నర్సింలు, పెద్దమ్మల రాజయ్య పాల్గొన్నారు.

## మాల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు

**హుస్నాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త**

హుస్నాబాద్ పట్టణ కేంద్రంలో ఆదివారం మాల సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ, ఎల్లమ్మ, నల్లపోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుస్నాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న హాజరై అమ్మ వార్లకు నైవేద్యం సమర్పించారు. అనంతరం పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతతో వర్ధిల్లాలని వేడుకుని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు బోజు రమాదేవిరవిందర్, మాల సంఘం అధ్యక్షుడు జాల లక్ష్మయ్య, సీష్, ఆగయ్య, బురుగు కిష్టస్వామి, సావుల వెంకటస్వామి, దేవయ్య, కేడం సంజీవ్, మహేందర్, రవిందర్, జ్యోతికుమార్, ఆనంద్, ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.



పోచమ్మ వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్

# బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియాలి

**రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు**

**సిద్ధిపేట ప్రభాతవార్త ప్రతినిధి**

కొండా లక్ష్మన్ బాపూజీ త్యాగాలు భవిష్యత్ తరాలకు తెలియాలని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. ఆదివారం రోజున సిద్ధిపేట పట్టణ కేంద్రంలో సిరిసిల్ల రోడ్డులో గల సుడా పార్కులో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నెలకొల్పిన కొండా లక్ష్మన్ బాపూజీ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ఆయన మాట్లాడుతూ స్వతంత్ర్యం కోసం మలిదశ ఉద్యమంలో మంత్రి పదవికి కొండా లక్ష్మన్ బాపూజీ రాజీనామా చేస్తే, . మలిదశ తెలంగాణ ఉద్యమంలో మంత్రి పధవికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాజీనామా చేశారని గుర్తు చేశారు. స్వతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో హైదరాబాద్ రాష్ట్రాన్ని ఆంధ్రాలో కలవవొద్దని వ్యతిరేకించిన గొప్ప వ్యక్తి బాపూజీ అని, ఆయన త్యాగాలు నేటి యువతకు తెలియజేయాలన్నారు. బాపూజీ విలువలు తెలిసిన వ్యక్తిగా జీవితాంతం విలువలతో బతికారన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బాపూ అండగా నిలిచిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు సిద్ధిపేటలో ఆయన విగ్రహం ఏర్పాటు చేయడం సంతోషకరమైన విషయమన్నారు. బాపూజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన పద్మశాలి వర్గాలకు ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌తో మాట్లాడి వారి భీమా వయస్సు గురించి ఆలోచిస్తామని హామీ ఇచ్చారు. ఇక దేశం విషయానికి వస్తే కాంగ్రెస్ హయాంలో హ్యాండ్లూమ్ బోర్డు ఏర్పాటు చేస్తే నేడు అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం దాన్ని రద్దు చేసి, చేనేత రంగాన్ని దెబ్బతీసింద న్నారు. హ్యాండ్లూమ్ బోర్డుతో పాటు కేంద్ర ప్రభుత్వం హ్యాండిక్రాఫ్ట్, పవర్ లూమ్, పరిశోధన సంస్థలను సైతం రద్దు చేసి వారిని దెబ్బతీయడంతో వారికి కల్పించే ఆరోగ్య భీమాను సైతం రద్దుచేశారని గుర్తు చేశారు. చేనేత రంగంపై సైతం కేంద్రం జీఎస్టి విధించి వారిని చిన్న చూపుచూడగా రాష్ట్రంలో చేనేతల అన్ని అప్పుల రుణాలను ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారన్నారు. రాష్ట్రంలో చేనేత కార్మికులకు ప్రభుత్వం అన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, రైతు భీమా తరహాలోనే చేనేత కార్మికులకు సైతం 5లక్షల భీమా తీసుకొచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రాష్ట్రంలో బతుకమ్మ పండగ కోసం 600లకోట్ల రూపాయల చీరలు ఆర్డర్ ఇచ్చామని, స్వతంత్ర్య వజ్రోత్సవ వేడుకల్లో రూ1.20కోట్లాది జాతీయ జెండాలను సైతం ఆర్డర్ ఇచ్చి చేనేత కార్మికులకు అండగా నిలిచామన్నారు. ఒక్క సిద్దిపేట నియోజకవర్గంలోనే కాకుండా జిల్లాలోని హుస్నాబాద్ చేనేత కార్మికులకు హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌తో మాట్లాడి సహకారం అందిస్తామని, అంతేకాకుండా వారి సంఘం కోసం భవన ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పి చైర్‌పర్సన్ రోజాశర్మ, వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు రమణ, ఫారుఖ్‌హుస్సేన్, సిద్దిపేట మున్సిపల్ చైర్మెన్ మంజులరాజనర్సు తోపాటు పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు డా కస్తూరి సతీష్, నాయకులు బూర మల్లేశం, కాముని రాజేశం, మార్కండేయులు, కుమ్మరికుంట రమేష్, ముడిగొండ శ్రీనివాస్, బిక్షపతి, ప్రభాకర్ పాల్గొన్నారు.



బాపూజీ విగ్రహాన్ని ప్రారంభించిన హరీష్‌రావు



చిన్నాను సన్మానిస్తున్న దృశ్యం

## ఫొటోగ్రాఫర్‌కు సన్మానం

**అక్కన్నపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :** ప్రపంచ ఫొటోగ్రఫీ రోజును పురస్కరించుకుని ఇటీవల నల్లగొండ జిల్లా ఫోటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అసోసియేషన్ వెడ్డింగ్ క్యాండిడ్ ఫొటోగ్రఫీ కాంపిటషన్‌లో హుస్నాబాద్ నియోజకవర్గంలోని అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన చిన్నా రాష్ట్ర స్థాయి అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆదివారం రోజున బిజెపి ఎస్టిమోర్చ జిల్లా అధ్యక్షుడు నునావత్ మోహన్‌నాయక్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సుధాకర్‌నాయక్, సంపత్, కళ్యాణ్‌విష్ణు, రైనానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జెండాలు జాగ్రత్తగా భద్రపరుచుకోవాలి
## ఎస్ఐ సజ్జనపు శ్రీధర్

**హుస్నాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త**

స్వతంత్ర్య భారత వజ్రోత్సవాల కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతీ ఇంటిపై ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను వజ్రోస్వాలు ముగిసిన సందర్బంగా అందరూ జెండాని తీసివేసి తమ ఇండ్లలో జాగ్రత్తగా భద్రపరచుకోవాలని హుస్నాబాద్ ఎస్ఐ సజ్జనపు శ్రీధర్ సూచించారు. ఆదివారం రోజున పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలు జాతీయ జెండాను జాగ్రత్తగా తీసి భద్రపరచుకోవాలని, జాతీయ జెండాలను ఎవరు అగౌరవ పరిచేలా వ్యవహరించినా, జెండాను అగౌరవ పరచినా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**చిన్నకోడూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**

చిన్నకోడూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-87 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు 35 ఏళ్ల తరా ్వత ఆదివారం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. 35 ఏళ్ల తరా ్వత కలిసిన పూర్వ విద్యార్థులు పాఠశాలలోని చిన్ననాటి జ్ఞాపకాలను నేమరువేసుకున్నారు. క్లాస్ రూంల్లోకి వెళ్లి అనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుని సంతోషం వ్యక్తం చేశారు. ఒకరి యోగా క్షేమాలు ఒకరు అడిగి తెలుసుకున్నారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు మల్లికార్జున్, అనంద్, బాల్‌రాజు, శ్రీనివాస్‌రెడ్డి, భిక్షపతి, రామస్వామి, ఇమామ్, వెంకటేశం, రవి, బాల్‌రెడ్డి, ఎస్. ఎల్లయ్య, నాగరాజు, దామోదార్‌రెడ్డి, బాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, శ్రీనివాస్, కనకచంద్రం, వాణిశ్రీ, శోభ, భాగ్యలక్ష్మీ, విజయలక్ష్మీ, పద్మశ్రీ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.



35 ఏళ్ల తరా ్వత కలుసుకున్న పూర్వ విద్యార్థులు



పట్నాలు వేసి మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

### మల్లన్నస్వామి ఆలయానికి
## భారీగా తరలివచ్చిన భక్తులు

**కొమురవెల్లి, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

ప్రముఖ శైవ క్షేత్రాల్లో ఒకటైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి వారి అలయానికి అదివారం భక్తులు భారీగా తరలివచ్చారు. అదివారం సెలవు దినం కావడంతో భక్తులు పిల్లాపాపలతో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కొందరూ భక్తులు స్వామి వారికి అభిషేకం, నిత్య కళ్యాణోత్సవం నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైన ఉన్న ఎల్లమ్మను దర్శించుకోవడంతో పాటు మట్టి పాత్రలతో అత్యంత భక్తి శ్రద్దలతో బోనం సమర్పించారు. మరికొందరు రాతిగీరలు వద్ద ప్రదక్షణలు, కోడెల స్తంభం వద్ద కోడెలు కట్టి పూజలు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు తగు ఏర్పాట్లు చేశారు.

## మండపాల ఏర్పాటుకు అనుమతులు తప్పనిసరి

**కోహెడ, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసే వినాయక మండపాలకు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని ఎస్ఐ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గణపతిని ప్రతిష్టించుకునే ప్రతి ఒక్కరూ పోలీసుల అనుమతి విధిగా తీసుకోవాలన్నారు. వినాయక ఉత్సవాలను నిర్వహించే సంఘాలవారు నిర్దేశించిన వివరాలను పొందుపర్చాలన్నారు. వినాయక నవరాత్రోత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా పోలీసులకు సహకరించాలన్నారు.

## ఓటరు లిస్టులో ఆధార్ నంబర్ అనుసంధానం చేయాలి

**నందిగామ ఆగస్టు28, ప్రభాతవార్త :** ఓటరు లిస్టులో ఆధార్ నంబర్‌ను తప్పనిసరిగా అనుసంధానం చేసుకోవాలని సర్పంచ్ జిల్లెల వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం నందిగామ గ్రామ పంచాయతీలో సర్పంచ్ ఓటర్ల లిస్టులో ఆధార్ నంబర్‌ను అనుసంధానం చేస్తే కార్యక్రమాన్ని ప్రారంభించారు. గ్రామంలో ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ తమ ఆధార్ కార్డుతో వచ్చి ఓటర్ లీస్టు లో ఆధార్ నంబర్‌ను రాయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఈశ్వర్ యాదవ్, నాయకు నెరేళ్ల బాల్ రెడ్డి, రాంబాబు, తుప్పుడు నర్సింలు, మల్లేష్, జాంగారి రాములు పాల్గొన్నారు.

### నాటి అమరుల త్యాగఫలితమే నేటి ఉచిత విద్యుత్: సిపిఎం

**ఘట్‌కేసర్ రూరల్, ఆగస్టు 28, ప్రభాత వార్త:** నాటి విద్యుత్ అమరుల రక్తతర్పణమే నేటి ఉచిత విద్యుత్ అందడానికి కారణమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు చింతల యాదయ్య అన్నారు. పోచారం మున్సిపాల్టి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో ఆదివారం నాటి విద్యుత్ ఉద్యమంలో అమరుల వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అమరులైన రామకృష్ణ, విష్ణువర్దన్ రెడ్డి, రామస్వామిల చిత్రపటానికి సీపీఎం నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు మాట్లాడుతూ నాటి ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు హయంలో చేపట్టిన విద్యుత్ సంస్కరణలను నిరసిస్తూ 22 సంవత్సరాల క్రితం చేపట్టిన విద్యుత్ ఉద్యమం సందర్భంగా బషీర్ బాగ్‌లో జరిగిన సంఘటనలో పోలీస్ తుటాలకు బలైన రామకృష్ణ, విష్ణువర్దన్ రెడ్డి, బాలస్వామిలు ప్రజల ఆకాంక్షల మేరకు ఉద్యమించి ఆసులుబాసినట్లు తెలిపారు. నాటి ఉద్యమంలో అమరుల పోరాట ఫలితమే నేడు రైతాంగా నికి ఉచిత విద్యుత్ అందడానికి కారణమైందన్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం మండల కార్యదర్శి ఎన్. సబిత, సభ్యులు జి. నాగమ ణి, అరుణ కుమారి, సాయి, నవీన్, కమాలకర్, సంధ్యాదేవి తదితరులు పాల్గొన్నారు.



మున్సిపల్ చైర్మన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్న నూతన పెన్షన్‌దారులు

## మున్సిపల్ చైర్మన్‌ను కలిసిన నూతన పెన్షన్‌దారులు

**గజ్వేల్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):**

నూతనంగా వితంతు, వికలాంగ, బీడీ పెన్షన్ పొందుతున్న లబ్దిదారులు ఆదివారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి. రాజమౌళిని కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ అన్ని వర్గాల ప్రజలు సంతోషంగా ఉండాలని ప్రతి క్షణం ఆలోచిస్తూ తెలంగాణ అభివృద్ధి చెందేవిధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందిస్తున్నారన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టులతో ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరుకు కష్టాలు లేకుండా చేసిన గొప్ప దార్శనికుడు సిఎం కెసిఆర్ అన్నారు. 57 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి, వితంతు, బీడీ, ఒంటరి మహిళలకు పెన్షన్ అందించి ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. విద్య, వైద్య పరంగా రాష్ట్రం అగ్రగామిగా ఉండేవిధంగా ప్రయత్నిస్తు దేశానికి రోల్ మోడల్‌గా నిలుస్తున్న సిఎం కెసిఆర్‌కు రుణపడి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐవిఎఫ్ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు నేతి చిన సంతోష్, 18వ వార్డు టీఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీను, సభ్యులు దాసు, నూతన పెన్షన్‌దారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమావేశం

**జగదేవ్‌పూర్, ఆగస్టు 28 (ప్రభాతవార్త):**



ఈ-పంచాయతీ సమావేశంలో పాల్గొన్న సంఘం సభ్యులు

ఈ-పంచాయతీ ఆపరేటర్ల సంఘం సమావేశం ఆదివారం సిద్దిపేటలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఈ-పంచాయతీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బరిగె నర్సింహులు పాల్గొన్నారు. సమావేశంలో ఈ-పంచాయతీ ఆపరేటర్ల సమస్యలపై చర్చించుకొని ప్రభుత్వానికి ఈ-పంచాయతీకి సంబంధించిన అన్ని పనులను సకాలంలో పూర్తిచేస్తూపై అధికారులకు ఎప్పటికప్పుడు నివేదికలు సమర్పించాలని, పనిలో ముందుండి జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని అన్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను, ఆసరా పెన్షన్లను, ఈ గ్రామ్ స్వరాజ్, గ్రామపంచాయతీలలో బర్త్, డెత్ సర్టిఫికెట్లను జారీచేయుట, గ్రామపంచాయతీకి సంబంధించిన లావాదేవీలను అంతర్జాలంలో నమోదు చేస్తూ ప్రభుత్వం చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాలకు సంబంధించిన వివరాలను అంతర్జాలంలో ఎప్పటికప్పుడు పొందుపరుస్తూ మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లో అంతర్జాలంకు సంబంధించిన అన్ని పనులు నిర్వహిస్తున్నామని అలాంటి తమను ప్రభుత్వం గుర్తించి ఉద్యోగభద్రత కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఈ-పంచాయతీ సంఘం అధ్యక్షుడు నవీన్‌గౌడ్, గౌరవ అధ్యక్షుడు లక్ష్మణ్, ఉపాధ్యక్షుడు వెంకటరాజిరెడ్డి, కోశాధికారి తడ్కమడ్ల సంతోష్‌కుమార్, ఈ-పంచాయతీ సంఘం సభ్యులు ప్రసన్న, సుమలత, బాలకృష్ణారెడ్డి, బాపురెడ్డి, శ్రావణ్, బాల్‌నర్సయ్య, ఎల్లం, బాలు, శ్రీనివాస్‌రెడ్డి, కర్ణాకర్, శ్రీకాంత్, లక్ష్మణ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## మైసమ్మకు ప్రత్యేక పూజలు

**కోహెడ, ఆగస్టు 28, ప్రభాతవార్త**

కోహెడ మండలంలోని సముద్రాల గ్రామంలో శనివారం రోజున పొలాల అమావాస్య ముగిసిన సందర్భంగా ఆదివారం రోజున సముద్రాల ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షుడు కొల్ల జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించడంతో పాటు బలి అర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పొలాల అమావాస్యలో గ్రామంలో దాదాపు రైతుల పంటల సాగు పూర్తయిందని, ఈ సందర్భంగా రైతులు సాగు చేసుకుంటున్న పంటలు సమృద్ధిగా పండడంతో పాటు వారు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాక్టర్ యూనియన్ ఉపాధ్యక్షుడు పిల్లి వె ంకన్న, ప్రధాన కార్యదర్శి పిల్లి అజయ్‌తో పాటు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.



మైసమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న ట్రాక్టర్ యూనియన్

## మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**బెజ్జంకి, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

మండల పరిధిలోని గాగిల్లాపూర్ గ్రామానికి చెందిన తడకపల్లి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందగా ఆదివారం శ్రీ లక్ష్మీనరసింహ కార్ ఓనర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం అతడి కుటుంబానికి 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే 25 కిలలో బియ్యంను వారు అందజేశారు.

ఈ కార్యక్రమంలో కార్ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు రావుల నర్సయ్య, ఉపాధ్యక్షులు ఐలేని నర్సింహ్మారెడ్డి, బొంతల శ్రీకాంత్, కోశాధికారి వేములవాడ పరమేష్, కార్య నిర్వహణ అధ్యక్షులు బండిపల్లి అనిల్, కొనె మల్లేశం , మిరుదొడ్డి అంజనేయులు, పైడిపల్లి మనోజ్ తదితరులు పాల్గొన్నారు.


**PUBLIC NOTICE**

The General Public is hereby informed that our client Shriram City Union Finance Limited, Himayathnagar Branch Hyderabad, is dealing with financing business in the course of business **SMT. NIKATH NOOR UL HUSNA W/o SRI MOHAMMED GHOUSE** approached our client for finance and accepted to deposit his title deeds in respect of his property i.e.,

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing No.2-33 with open place total admeasuring 250-00 Square Yards, Situated at Gramakantam Kokkonda Village, Mulugu Mandal, Medak District under Kokkonda Grampancayat and bounded by:- NORTH:- House of Y.Narendra, SOUTH:- Plot of Shaik Rukyabee, EAST:- House of B.Saila, WEST:- Street Road, towards security for the loan availed by him. If any person or persons having any claim, right, title or interest in the above said property may approach the undersigned within 7 days from the date of this publication or else our client will proceed with the transaction.

**K. NAGA SRI VALLI**
Advocate,
HIG II Block No..8, Flat No. 5
Baghlingampally,
Hyderabad-500044
Email:Nagasri valli@yahoo.co.in
**Mobile: 9395375845**

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **SMT. THALARI MAMATHA W/o. SRI.BIKSHAPATHI** aged about 31 years, Occ. House Wife, R/o.H.No.1-9, Jeedipalle Village, Manoharabad Mandal, Medak District, Telangana State, has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SMT. THALARI MAMATHA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot, admeasuring are of 70 Sq.yds., or equivalent to 58.52 Sq.Mts., in forming part of Survey No.27/^B/1, Situated at Jeedipalle Village and Grampanchayth, Manoharabad Mandal, Medak District, Regn. Sub-Dist: Toopran, Regn. Dist: Medak at Sangareddy, M.P.P.Toopran, Z.P.P.Medak, Telangana State and bounded by: **NORTH:** Open Place of (Vendor) Tupakula Bikshapathi, **SOUTH:** Plot of Pothagouni Rama Goud, **EAST:** 12'Wide Road, **WEST:** House of Kotha Yenugu Srihari.

**Sd/- P.SRINIVASA RAO**
Advocate
Flat No.A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal,
Hyderabad-39, **Cell: 9346666438.**

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **SMT. PAMBALA VIJAYA W/o. SRI. P.VITTAL** aged about 31 years, Occ. House Wife, R/o.H.No.5-7,Shivampet Village and Mandal, Medak District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SMT. PAMBALA VIJAYA** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the House Bearing H.No.5-76/2, an admeasuring area of 272 Sq.Yds., (Constructed House Plinth area 647 Sft., A.C.C.Roof) Situated at Shivampet Village and Grampan chayth, Shivampet Mandal, Medak District, Regn.Sub-Dist: Narsapur, Regn.Dist:Medak, M.P.P.Shivampet, Z.P.P.at Sangareddy, Telangana State and bounded by: **NORTH:** Open Place of Pambala Lakshmi, **SOUTH:** Godam Open Place, **EAST:** Grampanchayath Way After water Tank, **WEST:** House of Rambala Muthyalu.

**Sd/- P.SRINIVASA RAO**
Advocate
Flat No.A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal,
Hyderabad-39, **Cell: 9346666438.**

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **SMT. PALLEMIDI SANTHOSHI W/o SRI.PALLEMIDI NARSIMLU** aged about 35 years, Occ. House Wife, R/o.H.No.4-62, Majidpalle Village Wargal Mandal, Siddipet District, Telangana State., has approached the Secundera bad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SMT. PALLEMIDI SANTHOSHI** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the R.C.C.House No.4-62, admeasuring 119.25 Sq.yds., (Constructed House Plinth area 783 Sft.,), Situated at Majidpalle Village and Grampanchayath, Wargal Mandal, Siddipet District, Regn.Sub-Dist: Gajwel, Regn.Dist:Medak at Sangareddy, M.P.P.Wargal, Z.P.P.Siddipet, Telangana State and bounded by: **NORTH:** Open Place of Payyavula Srinivas, **SOUTH:** House of Pallemidi Gangaram, **EAST:** House of Babburi Shiva, **WEST:** Road (Gajwel to Toopran).

**Sd/- P.SRINIVASA RAO**
Advocate
Flat No.A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal,
Hyderabad-39, **Cell: 9346666438.**

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **SRI. MOHAMMAD AREEF S/o. SRI MAHABOOB** aged about 36 years, Occ: Business, R/o. Doulathabad Village and Mandal, Siddipet District, Telangana State, has approached the Secundera bad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SRI. MOHAMMAD AREEF** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the R.C.C. House No.12-59/A/1/1 (Assessment No.118300 9182), admeasuring 77.50 Sq.Yds., or equivalent to 64.79 Sq.mts., (House Constructed Plinth area 697 Sft.,), Situated at Residential Zone, Block No.12, Gajwel Village and Mandal, Pragnapur-Gajwel Municipality, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist: Medak at Sanga reddy,Telangana State and bounded by: **NORTH:** House of Aleema, **SOUTH:** House of Nagesh, **EAST:** 15' Feet Wide Road, **WEST:** House of Dasthagir.

**Sd/- P.SRINIVASA RAO**
Advocate
Flat No.A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal,
Hyderabad-39, **Cell: 9346666438.**

**PUBLIC NOTICE**

The General Public hereby informed that **SMT. JINNA PAVANI W/o. SRI. KRISHNA** aged about 32 years, Occ. House Wife, R/o.H.No.4-138, MPDO Office, Gajwel Mandal, Siddipet District, Telangana State., has approached the Secunderabad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SMT. JINNA PAVANI** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the Open Plot, admeasuring 108 Sq.Yds. or equivalent to 90.30 Sq.mts., in forming part of Survey No.597^A/3, Situated at Residential Zone, Block No.1, Pragnapur Village, Gajwel Mandal, Pragnapur-Gajwel Municipality, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn. Dist:Medak at Sanga Reddy, Telangana State and bounded by: **NORTH:** 12' Wide Road, **SOUTH:** Plot of Arunoji @ Vadla Padma & Arunoji Swamy, **EAST:** Plot of Laxman Chary, **WEST:** Panadhi.

**Sd/- P.SRINIVASA RAO**
Advocate
Flat No.A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal,
Hyderabad-39, **Cell: 9346666438.**

**PUBLIC NOTICE**

The General Public hereby informed that pertains to **SRI.PYATAVARI SHANKAR GOUD S/o. SRI.DASTAGIRI GOUD** aged about 37 years, Occ. Business, R/o.H.No.2-102/2, Begumpet Village, Raipole Mandal, Siddipet District, Telangana State., has approached the Secundera bad Branch, Shriram City Union Finance Ltd., Hyderabad to obtain Loan by put their documents by way of Mortgage in respect of Schedule of Property to secure the future Liability towards loan amount. If any person or person/s having any objection, right, claim, title, interest over the Schedule of property shall approach the undersigned with support of their claim within seven days, failing which the loan amount shall be sanctioned to **SRI.PYATAVARI SHANKAR GOUD** and no claim or no objection of any kind thereafter will be entertained.

**SCHEDULE OF THE PROPERTY**

All that the RCC Building bearing H.No.1-4/03 (Assessment No.320617800 332), admeasuring 292 Sq.Yds., (House Constructed Plinth area 1296 Sft., of 144 Sq.Yds.,) Situated at Begumpet Village and Grampanchayath, Raipole Mandal, Siddipet District, Regn. Sub-Dist: Gajwel, Regn.Dist: Siddipet, M.P.P. Raipole, Z.P.P.Siddipet, Telangana State and bounded by: **NORTH:** Gramapanchayathi Road, **SOUTH:** R&B Road, **EAST:** House of Markanti Kamalamma, **WEST:** Gramapanchayathi Road.

**Sd/- P.SRINIVASA RAO**
Advocate
Flat No.A-14, Ground Floor,
Srinivasa Heights Apts, Uppal,
Hyderabad-39, **Cell: 9346666438.**

# పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



గాంధీచౌక్ వద్ద మట్టి విగ్రహాల పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే

## ప్రశాంత వాతావరణంలో పండగను జరుపుకోవాలి

**టీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు చింతా ప్రభాకర్**

**సదాశివపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** వినాయక చవితి పండగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చింతా ప్రభాకర్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని గాంధీచౌక్ వద్ద మున్సిపల్ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాలను ఉచితంగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు అందరు భాగస్వాములు కావాలన్నారు. మట్టితో కలిసిపోయే విగ్రహాలనే వినియోగించి అందరు వినాయకునికి పూజలు ఘనంగా నిర్వహించి పండగ జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చింతగోపాల్, ఇంజనీర్ రాజేష్, కౌన్సిలర్లు పిల్లోడి విశ్వనాథం, ఆకుల శివకుమార్, చౌదరి ప్రకాష్, ఇంద్రమోహన్‌గౌడ్, కోఆప్షన్ సభ్యులు అంజయ్య, టీఆర్ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి పిల్లిగుండ్ల వీరేశం, టీఆర్ఎస్ నాయకులు ముభీన్, సమీ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

## జిన్నారంలో క్రికెట్ టోర్నీ ప్రారంభం



క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు

**జిన్నారం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మండల కేంద్రంలో కొత్తగా నిర్మిస్తున్న మినీ స్టేడియంలో ఆదివారం వన్ డే క్రికెట్ టౌర్నమెంట్‌ను షురూ చేశారు. జిన్నారం గ్రామ స్థాయి టోర్నమెంట్‌ను టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వెంకటేశం గౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు శ్రీనివాస్‌రెడ్డిలు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్రీడలు స్నేహానికి, ఆరోగ్యానికి దోహదపడాయని, తమలో దాగి ఉన్న నైపుణ్యాన్ని ప్రదర్శించుకునే అవకాశం టోర్నమెంట్‌ల ద్వార బహిర్గతం అవుతుందన్నారు. కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ సంజీవయ్య, వార్డు సభ్యులు, నాయకులు శ్రీనివాస్ యాదవ్, ఎర్రుపల లింగం, శ్రీనివాస్‌గౌడ్, కొరబోయిన నరేష్, బ్రహ్మేందర్‌గౌడ్, తోట నర్సింగ్‌రావు, చిటుకుల వెంకటేష్, కొరబోయిన యాదయ్య, మల్లేష్, బాలరాజ్, యువకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## పోలీస్ ఎంపిక రాత పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సిఐ



పరీక్ష కేంద్రాన్ని సందర్శించిన సిఐ నవీన్‌కుమార్

**సదాశివపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** పట్టణ పరిధిలోని భవిత జూనియర్ కళాశాల, ఉజ్వల కళాశాలలో నిర్వహించిన పోలీస్ ఎంపిక రాత పరీక్ష కేంద్రాలను ఆదివారం సిఐ నవీన్‌కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగలక్ష్మి, ప్రిన్సిపాల్‌లు బాలరాజు, కూచని శ్రీనివాస్, రామకృష్ణ, అధ్యాపక బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆసరా పెన్షన్‌లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



ఆసరా పెన్షన్‌లను అందజేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**జహీరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** పట్టణ శివారులోని అల్లీపూర్ గ్రామ పంచాయితీలో ఆదివారం లబ్దిదారులకు ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు ఆసరా పెన్షన్ గుర్తింపు కార్డులను పంపిణి చేశారు. 57 సంవత్సరాలు నిండిన అందరికి టిఆర్ఎస్ ప్రభుత్వం పెన్షన్‌లను మంజూరు చేసిందని గుర్తు చేశారు. పేద కుటుంబాలకు ఆసరా పెన్షన్‌లు ఆసరాగా ఉంటాయన్నారు. కార్యక్రమమంలో ఆత్మకమిటి చైర్మన్ పెంటారెడ్డి, పట్టణ టిఆర్‌వెస్ అధ్యక్షులు సయ్యద్ మోహియోద్దిన్, మాజీ మున్సిపల్ చైర్మన్‌లు మంకాల్ సుభాష్, తంజీం, బిషయప్ప, నాయకులు ఇజ్రాయిల్ బాబి, హంజా అక్రమ్, ముర్తుజా, ఏషప్, దీపక్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయాధికారులు

**కంది, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మండలంలోని చిమ్నాపూర్ గ్రామంలో రైతులు సాగు చేస్తున్న పంటలను వ్యవసాయ అధికారులు ఆదివారం పరిశీలించారు. పంటల అధిక దిగుబడికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పాటించాల్సిన యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు అడిగిన పలు ప్రశ్నకలు అధికారులు నివృతి చేశారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చైతన్యా, ఏఇఓ కృష్ణవేణ, గ్రామ ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

## అర్హులందరికి "ఆసరా" : ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

**రామచంద్రాపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తున్నారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పేర్కొ న్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని కొల్లూరు లో ఆదివారం నూతనంగా మంజూరు చేసిన 409 మందికి ఆసరా పింఛన్ల ప్రొసీడింగ్ పత్రాలను ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారందరికీ ఆసరా ఫింఛన్లు అందిస్తున్నామన్నారు. దివ్యాంగులకు నెలకు రూ. 3,016, వృద్ధులు, వితంతువులకు, ఇతర క్యాటగిరీల వారికి నెలకు రూ. 2,016 చొప్పున ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలితా సోమిరెడ్డి, వైస్ చైర్మన్ బి రాములు గౌడ్, వార్డు కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షులు దేవేందర్ యాదవ్, వివిధ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



ఆసరా పింఛన్ ప్రొసీడింగ్ పత్రాలను అందజేస్తున్న మహిపాల్‌రెడ్డి

**పటాన్‌చెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త:** పల్లెల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని ముత్తంగి ప్రధాన రహదారి నుంచి నాగార్జున కాలనీ వరకు జీవీకే ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సౌజన్యంతో రూ. 2 కోట్లతో సిసి రోడ్డు పనులకు శ్రీకారంచుట్టామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇంద్రేశం, రామేశ్వరం, బండ, చిట్కుల్ గ్రామాల పరిధిలో 5 కోట్ల 80లక్షల రూపాయల అంచనా వ్యయంతో ఓవర్ హెడ్ ట్యాంకులు, సీసీ రోడ్లు, తాగునీటి పైపులైన్ల నిర్మాణ పనులు ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో ఉన్న పటాన్‌చెరువు నియోజక వర్గంలో నూతన కాలనీలు వెలుస్తున్నాయని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు నిధులు కేటాయిస్తున్నామన్నారు. దేశంలోనే మొదటగా పల్లె ప్రగతి, పట్టణాల్లో అభివృద్ధికి పట్టణ ప్రగతి కార్యక్రమాలను నిర్వహిస్తూ అభివృద్ధికి కృషి చేస్తున్న ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పేరు తెచ్చుకున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి అధ్యక్షులు సుష్మశ్రీ వేణు గోపాల్‌రెడ్డి, జడ్పీటిసి సభ్యులు సుప్రజా వెంకట్ రెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ కుమార్ గౌడ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు స్వప్న శ్రీనివాస్, ఉపేందర్, మధు, ధరణి అంతిరెడ్డి, నరసింహులు, మంజుల శ్రీశైలం, మాధవినరేందర్‌రెడ్డి, పాండు, దశరథ్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి, అంతి రెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, బండి శంకర్ పాల్గొన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న మహిపాల్‌రెడ్డి

### చిట్కుల్‌లో సిసి రోడ్డు పనులు ప్రారంభం

**పటాన్‌చెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని చిట్కుల్ గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సిసి రోడ్డు పనులు, పైప్‌లైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా టిఆర్ఎస్ ప్రభుత్వం పాలన చేస్తోందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నీలం మధు ముదిరాజ్, జడ్పీటిసి సుప్రజా వెంకట్‌రెడ్డి, ఎంపిపి అధ్యక్షులు సుష్మశ్రీవేణు గోపాల్‌రెడ్డి, ఎంపిపి ఉపాధ్యక్షులు చిల్వరి స్వన్నశ్రీను, ఇఓ కవిత, ఎంపిటిసి సభ్యులు, నాయకులు వెంకటేశ్, కృష్ణ, బుజంగం, మురళి, రాజ్‌కుమార్, యాదగిరి, ఆంజనేయులు, టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాండు, మాజీ ఎంపిపి శ్రీశైలం, కాలనీ అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఏడుపాయల దుర్గమ్మకు ప్రత్యేక పూజలు

**పాపన్నపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని అమ్మవారి సన్నిదిలో ఆదివారం భక్తులతో సందడిగా మారింది. ఆదివారం సెలవు రోజు కావడంతో ఆయా ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న భక్తులు తమ మొక్కు బడుల్లో భాగంగా అమ్మవారికి తలనీలాలు సమర్పించి మంజీరాలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారికి ఒడిబియ్యం, కుంకుమార్చన, బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించారు. అమ్మవారి దర్శనానికి భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఆలయ కమిటి చైర్మన్ సాతెల్లి బాలాగౌడ్, ఆలయ ఇఓ సార శ్రీనివాస్‌లు ఆలయ సిబ్బందితో కలిసి తగు ఏర్పాట్లు చేశారు. ఎస్ఐ విజయ్‌కుమార్ ఆలయ పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**పాపన్నపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పొడిచాన్‌పల్లి గ్రామంలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న శ్రీకాంత్‌రెడ్డి కుటుంబ సభ్యులకు మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఆదివారం సాయంత్రం పరామర్శించారు. శ్రీకాంత్‌రెడ్డి మృతిపట్ల ఆమె సంతాపం వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని కొడుపాక గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు శనివారం సాయంత్రం గ్రామ శివారులోని కుంటలో ఈతకు వెళ్లి మృత్యువాడ పడిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆదివారం వారి కుటుంబాలను కలుసుకుని కుటుంబ సభ్యులను పరామర్శించి 10వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. ఎమ్మెల్యే వెంట టిఆర్ఎస్ మండల అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి, కొడుపాక సర్పంచ్ సంగప్ప తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుమ్మడిదల, ఆగస్టు 28, ప్రభాతవార్త:** గుమ్మడిదల మండలం వీరారెడ్డిపల్లి గ్రామంలో తీగల శేఖర్ ముదిరాజ్‌కు యాక్సిడెంట్‌లో కాలు ప్రాక్చర్ అవడం జరిగింది. ఈ విషయాన్ని సర్పంచ్ రేణుక స్వామి, టీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు శివకుమార్, ఎంపీటీసీ పర్వతమ్మ, ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి ఎమ్మెల్యే సోదరుడు గూడెం మధుసూదన్‌రెడ్డితో ఆస్పత్రి ఖర్చుల నిమిత్తం ఆ కుటుంబానికి గ్రామ ప్రజా ప్రతినిధులతో కలిసి 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ రావు, గోపాల్, సురేష్, వెంకటేష్, ప్రవీణ్, గణేష్, కృష్ణ, యాదయ్య, బాలయ్య, స్వామి, సత్యనారాయణ, మల్లేష్, శేఖర్, రాములు నరసయ్య, సాయిలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నేడు కేతకీలో శ్రావణ మాస ముగింపు

**ఝరాసంగం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దక్షిణ కాశీగా ప్రసిద్ధి చెందిన ఝరాసంగంలోని శ్రీ కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో శ్రావణ సోమ వారం ముగింపు పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అధికారులు, అర్చకులు తెలిపారు. ముగింపు సందర్భంగా ఆలయంలో అభిషేకం, లక్ష బిల్వార్చన, అన్నదానం నిర్వహించడం జరుగుతుందన్నారు. రాత్రికి భజన ముగింపు ఉంటుందని భజన మండలి అధ్యక్షులు కేదార్ తెలిపారు. అనంతరం ఆలయానికి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రాల నుండి భక్తులు అధిక సంఖ్య లో తరలివచ్చి శ్రావణ ముగింపు కార్యక్రమాన్ని విజయవంగం చేయాలన్నారు.

## గ్రామాల అభివృద్ధికి పెద్ద పీట

**చిన్నశంకరంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** టీఆర్ఎస్ పాలనలో గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసినట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు రాజు అన్నారు. ఆదివారం మండల పరిధి కోండాపూర్ గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గోని మాట్లాడారు. సీడీపీ నిదుల ద్వారా ముదిరాజ్ సంఘం భవన నిర్మాణానికి 5లక్షలు, జడ్పీ నిదుల ద్వారా సీసీ రహదారికి వరో 2లక్షలు రూపాయలు మంంజూరు అయినట్లు ఆయన తెలిపారు. సర్పంచ్ శశిరేఖకు నిదుల మంజూరు ధృవ పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శేఖర్, నాయకులు ఎల్లం, రవి, సిద్దిరాంలు, యాదగిరి, పాల్గొన్నారు.



కొండాపూర్‌లో నిధుల మంజూరు వివరాలను తెలుపుతున్న సర్పంచ్ శశిరేఖ



బస్తీ దవఖానను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

## బస్తీల్లో సుస్తీ తొలగించేందుకు దవాఖానాలు

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి**

**రామచంద్రాపురం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** బస్తీ ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలోనే మొట్టమొదటిసారిగా బస్తీ దవఖానాలను ప్రారంభించారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఇందిరా కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన బస్తీ దవాఖానాను ఆదివారం సాయంత్రం స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో భాగంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు నిర్మించడంతో పాటు బస్తీల్లోనూ ప్రతిరోజు వైద్యులు అందుబాటులో ఉండేలా వీటిని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. ప్రజలు ప్రైవేటు క్లినిక్లను ఆశ్రయించకుండా వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మల్లేపల్లి లలితాసోమిరెడ్డి, వైస్ చైర్మన్ బి.రాములుగౌడ్, స్థానిక కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ హాలు ప్రారంభించిన జెడ్పీటీసీ



అంబేద్కర్ హాలును ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్

**నిజాంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మండ కేంద్రంలోని ఒకటవ వార్డులో 30 వేల రూపాయలతో అంబేద్కర్ హాలు నిర్మాణాన్ని జెడ్పీటీసీ సొంత నిధులతో నిర్మించారు. ఈ మేరకు జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ కాలనీ సభ్యులతో కలిసి ఆదివారం నాడు అంబేద్కర్ హాలును ప్రారంభోత్సవం చేశారు. అనంతరం గ్రామ అభివృద్ధి తన వంతుగా కృషి చేస్తున్న జెడ్పీటీసీ పంజా విజయ్ కుమార్ కు కాలనీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్మెడ సర్పంచ్ చప్పెట్ నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ తుమ్మదల రమేష్, నాయకులు పూర్తి అక్షయ్, కాలనీవాసులు లక్ష్మణ్, శ్రీకాంత్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి రూ. 65 వేల విరాళం

**సదాశివపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:** పట్టణంలోని 3వ వార్డులో డెంజర్ బాయ్స్ యూత్ గణనాథుడికి జిటిఆర్ డెవలపర్స్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షులు తుల్జారామ్ 65 వేల రూపాయలను తమ వంతు సహయంగా విరాళం ఆదివారం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంటపం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని హామి ఇచ్చారు. దానికి యూత్ సభ్యులు కుమార్, సునిల్, కృష్ణకుమార్, శ్రీహరి, సతీష్, చింటు, వెంకటేశం, రవి, సిద్దాపురం సునిల్, యం.రాజు, కిషోర్, దుర్గప్రసాద్‌లు సంతోషం వ్యక్తం చేశారు.

## కంగ్టి మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**కంగ్టి, ఆగస్టు 28, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని దామర్గిద్దా గ్రామంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్ రెడ్డి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం అర్హులైన 24 మంది లబ్ధిదారులకు ఆసరా పెన్షన్‌లు ఇవ్వడం జరిగింది. రూ.20 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. ఆసం పండరి కుమార్తెకు కళ్యాణలక్ష్మి చెక్కును అందజేశారు. రూ. 5 లక్షలతో నిర్మించిన సైడ్‌డ్రైన్, సీసీ రోడ్డును ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా గాంధీనగర్ గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను ఆయన చేశారు. 11 ఆసరా పెన్షన్‌లు, రూ. 20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. హైదర్ అలికి రూ. 20 సిఎంఆర్ఎఫ్ చెక్కును ఎమ్మెల్యే అందించారు. అదే విధంగా జంగి (బి) గ్రామంలోనూ పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలను నారాయణఖేడ్ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్‌రెడ్డి విచ్చేసిన సందర్భంగా గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. ఇందులో భాగంగా ఎమ్మెల్యే 30 మందికి ఆసరా పెన్షన్‌లు, 20 లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేయడం జరగింది. కళ్యాణలక్ష్మీ చెక్కులను బాగవ్వ, సుందరమ్మ లకు ఎమ్మెల్యే అందించారు. మృతి చెందిన గుండప్ప స్వామి కుటుంబాన్ని పరామర్శించి ఆయన కూతుళ్ల చదువుకు సహాయం అందిస్తానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. అలాగే సాధు తండా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో భాగం గా అర్హులైన 9 మంది లబ్ధిదారులకు సర్పంచ్ సంతోష్‌తో కలిసి ఆసరా పెన్షన్‌లు, 20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేయడం జరిగింది. కళ్యాణలక్ష్మి చెక్కులను కమలబాయి, జనబాయి లకు అందించిన ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందిచండం జరిగింది. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నడూ లేనివిధంగా మన ప్రాంతంలో అభివృద్ధి నేడు జరిగిందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కోట లలిత ఆంజనేయులు, ఎంపీపీ సంగీతవెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎస్కే గంగారాం, సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు సిద్దు పాటిల్, మండల పార్టీ ఉపాధ్యక్షులు దత్తురావు, ఎంపీటీసీలు ముత్యాల సాయిలు, శ్రీకాంత్, సర్పంచ్‌లు సంతోష్, శంకర్, బస్వరాజ్, యాదయ్య, ఉప సర్పంచ్ సాయిలు, మండల నాయకులు కృష్ణా ముదిరాజ్, నాగన్న శెట్కార్, మాణిక్‌రెడ్డి, అశోక్ రావు, సంజీవ్ పాటిల్, అంజయ్య చారి, ఈశ్వర్, యువ నాయకులు కాలే రాజు, మహిపాల్ లబ్ధిదారులు పాల్గొన్నారు.



గాంధీనగర్‌లో ఆసరా ఫెన్షన్‌లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి



కంపెనీ ముందు ఆందోళన చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

## వేకా కంపెనీ కార్మికుడి మృతి

**మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ ఎంఆర్పీఎస్ ఆందోళన**

**హత్నూర, ఆగష్టు 28, ప్రభాతవార్త:** హత్నూర మండలం ముచ్చర్ల గ్రామ శివారులోగల వేకా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు లింగంపల్లి మొగులయ్య ఆకస్మాత్తుగా పడిపోవడంతో హుటాహుటిన కంపెనీ యాజమాన్యం ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ చికిత్స తీసుకున్న నాలుగురోజుల తర్వాత మృతిచెందడంతో వేకా కంపెనీ ముందు ఆదివారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి న్యాయం జరగాలని 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి మృతుని భార్యకు పర్మనెంట్ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేయడంతో కంపెనీ యాజమాన్యం ఎనిమిది లక్షల 50 వేల రూపాయలతో, పర్మనెంట్ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి జిల్లా కన్వీనర్ మైసాగల్ల బుచ్చేంద్ర మాదిగ, ఎమ్మార్పీఎస్ మాజీ జిల్లా కో-కన్వీనర్ గంధగల్ల ప్రసాద్ మాదిగ, మండల మాజీ కన్వీనర్ గంధ గల వీరయ్య మాదిగ, మండల కో-కన్వీనర్ దేవులపల్లి నవీన్ కుమార్ మాదిగ, నల్లోల్ల ఎల్లయ్య, గ్రామస్తులు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ




సిఎంఆర్ఎఫ్ చెక్కును అందచేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

**న్యాల్‌కల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** పేదలు అనారోగ్యానికి గురైతే మెరుగైన చికిత్సలు అందుకునేందుకు సిఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతగానో ఆసరాగా ఉంటాయని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని గుంజోటి గ్రామానికి చెందిన బి శ్రీనివాస్ అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే సిఎంఆర్ఎఫ్ చెక్కును మంజూరు చేయించారు. 32 వేల సిఎంఆర్ఎఫ్ చెక్కును ఆదివారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందించారు. చెక్కును అందుకున్న శ్రీనివాస్ కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు, సహకరించిన నాయకులు పథకం అమలు చేస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో కంకర క్రషర్ల ఏర్పాటును విరమించుకోవాలి

**-సిపియం నేత నాగేశ్వర్‌రావు**

**పటాన్‌చెరువు, ఆగస్టు 28, ప్రభాతవార్త:** ఊట్ల, రాళ్లకత్వ గ్రామాల్లో కంకర క్రషర్ల ఏర్పాటును విరమించుకోవాలని సిపిఎం నాయకులు బి. నాగేశ్వర్‌రావు సూచించారు. ఆదివారం నాగేశ్వర్‌రావు మాట్లాడుతూ ప్రజాభిప్రాయం సేకరణ అంటూ నిర్వహించిన సభకు రైతులు వచ్చి అభిప్రాయాలను వెళ్లబుచ్చితే పోలీసులు లాఠీలకు పనికల్పించడం దారుణమని మండిపడ్డారు. క్రషర్ల ఏర్పాటుతో పంటపొలాలు నాశనం అవుతాయని చెప్పారు. క్రషర్ల ఏర్పాటుకు రైతులు చేస్తున్న ఉద్యమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని భరసా ఇచ్చారు. భవిష్యత్తులో జరిగే పోరాటాల్లో సీపీఎం పార్టీ ప్రత్యక్షంగా పాల్గొంటుందన్నారు.

## సిద్దివినాయకుడికి హద్నూర్ భక్తుల పూజలు

**-ఆలయంలో భక్తుల అన్నదానం**

**న్యాల్‌కల్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** శ్రావణ మాసం ముగింపును పురస్కరించుకుని మండలంలోని రేజింతల్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ సిద్దివినాయకుడికి మండలంలోని హద్నూర్ గ్రామ భక్తులు ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు. శ్రావణ మాసాన్ని పురష్కరించుకుని ప్రతి నిత్యం ఉదయం 5.30 గంటలకు గ్రామానికి చెందిన 23 మంది భక్తులు నిత్యం ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేయడం గత మూడు సంవత్సరాలు ఆనవాయితీగా వస్తోంది. ఈమారు సైతం గ్రామ భక్తులు సిద్దివినాయకుడి ఆలయానికి చేరుకుని అర్చకులు మోహన్‌రావు, ప్రకాశ్, వినోద్‌లు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శ్రావణ మాసం ముగింపును పురష్కరించుకుని ఆదివారం ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదానం చేశారు.

### మంగళవారం హద్నూర్ గణపతి వద్ద...

శ్రావణ మాసాన్ని పురష్కరించుకుని మండలంలోని హద్నూర్ గ్రామ శివారులోని స్వయంభూవు శ్రీ వరసిద్ధి వినాయకుడి ఆలయంలో హద్నూర్ గ్రామానికి చెందిన భక్తులు నిత్యం ఉదయం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తూ వచ్చారు. శ్రావణ మాసం ముగింపును పురష్కరించుకుని ఈ నెల 30వ తారీఖున ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు అన్నదానం చేయనున్నట్లు హద్నూర్ భక్తులు పట్లోళ్ల ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.

## చెరువు కట్టకు మరమ్మతులు

**చిన్నశంకరంపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త:**



అంబాజిపేట పెద్ద చెరువు తూం వద్ద మట్టిపనులు చేస్తున్న దృశ్యం

చిన్నశంకరంపేట పట్టణం, అంబాజిపేట గ్రామా శివరులలోని పెద్ద చెరువు కట్ట తూం వద్ద మట్టి కోట్టుకపోయి నీరు వృదాగా పోతుంది. రైతులు గమనించి పట్టణ సర్పంచ్ రాజిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా జేసిబి సహాయంతో మట్టిని పోయించి నీటి వృదాను అరికట్టించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్సీ

**మర్పల్లి ఆగస్ట్ 28 ప్రభాతవార్త :**
మర్పల్లి మండల్ సహాకార సంఘం మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ గుప్తా తల్లి ప్రమీలదేవి అనారోగ్యంతో ఇటీ వల మృతి చెందిగా ఆదివారం నాడు ఎమ్మెల్సీ మహెందర్ రెడ్డి జిల్లా గ్రంధాలయ చైర్మన్ కొండల్ రెడ్డి వారింటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం బిల్‌కల్ గ్రామంలో ఎంపీటీసీ భర్త నర్సిం లు అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పోంది ఇంటికి రాగా వారి కుటుం బాన్ని పరామర్శించి అర్థిక సహాయం అందజేశారు. అదే గ్రామానికి చెందిన సి.విట్టల్ కుమాడు రోడ్డు ప్రమాదంలో గాయపడడంతో వారి కుటుంబాన్ని కూడా పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షు రాలు లలీతరమేష్ మార్కెట్ కమిటి ఉపాధ్యక్షుడు రామేశ్వర్, రమేష్ తదితరులు పాల్గోన్నారు.